నిరుద్ధభారతము

ఇది

మంగిపూడి వేంకటశర్మచే

రచియింపఁబడినది.

శ్రీ...రాయ పుస్తకభాండాగారము
నెం. ...
రాజమహేంద్రవరము

శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాల

రాజమహేంద్రవరము.

౧౯౧౫. 1915

వెల రు ౦-౨-౦

ర్వస్వామ్యసంకలితము.

హెచ్చరిక.

ఉ. పంచములార! యంతరిత భవ్యగుణోత్కరులార! గర్భితో
దంచిత శక్తులార! యసమర్థులె మీరలు! గొఱ్ఱెమందలో
వంచితమై చరించు నల వ్యాఘ్రకిశోరము రీతిఁ బూర్తిగా
వంచితులైతి రాత్మబల వైఖరి నెంచుఁడు! మేల్కొనుండిఁకన్

తె.సా. 12846 పేం.మం.
SRI GOWTHAMI REGIONAL RESEARCH LIBRARY, RJY. GOVT. OF (A.P.)

శ్రీ ... పుస్తక భాండాగారము నెం.......... రాజమహేంద్రవరము
CHECKED 1982

పీఠిక.

భరతఖండము నిరుద్ధము. స్వత్వస్థాపనమం దసమర్థము. ఈ విషయము నెఱుంగుటయుఁ దన్నిరోధమును దొలఁగించుకొనుమార్గంబు లరయుటయు ననంతరము ధర్మస్థాపన మొనర్చుటయు విధియైయున్నది. సంఘమున కాయువుపట్టుల నరసి వానియందు ప్రాణంబులు పూరించినగాని స్వత్వము రాదు. కావలసినది సంఘసంస్కారము. సంఘమర్యాదలు సంఘస్వభావము తెలియని సంస్కరణోద్యమము, భిన్నభిన్న జాతులను వర్ణములను కలిపివేయుటకు ప్రయత్నించి విఫలమైనది. కొద్దిమం దెక్కడనైన జాతిభేదమును సంస్కారము కొఱకు వదలుకొన్నను స్వధర్మనిరసకు లగుచుంటచే సంఘమున కంతమేలు కలుగలేదు.

బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రు లనునాల్గు ప్రధానవర్ణములును వీని యనులోమ ప్రతిలోమజాతులు, పతితులును, బాహ్యజాతులును గలసిన భరతఖండసంఘము మనువునాఁటినుండి నేఁటివరకుఁ గొంచెమించుమించుగ నొక్కచేతీరుగ వచ్చుచున్నది. జాతుల కొండొరులతో సంబంధము లేకున్నను, అన్నిఁటికి నొక్క కేంద్రముతో సంబంధము కలిగియుండుటవలన నెన్ని భేదములుండియు సంఘ మొకప్పుడు బలవంతమై స్వత్వస్థాపనసమర్థమై యుండెను. ఇప్పు డాకేంద్రస్థానము సంఘమందు లేకుంటయు జాతిభేదములు మునుపటివలెనే యుండుటయు రెండును తటస్థించుటచే స్వత్వశూన్యమై సంఘము క్షీణించుచున్నది. నిమ్నజాతులని యిప్పుడు వాడఁబడు కొ[illegible] జాతులేకాక సంఘమంతయు నిమ్నమయి నిరుద్ధమై నిరుద్ధభారతశబ్దకల్పన కవకాశమిచ్చినది.

కర్తవ్యము కేంద్రస్థానము కనుగొనుటయా? భేదము లడఁగించి సంఘమంతయు నేకముఁ గావించుటయా? ఇంతకాలమునుండి విమతములు [illegible]

శీయులు, వర్ణవిభేదములేని సంఘములు, రాజులుగా కాపులుగా మనదేశమునందు నివసించినను తురకల కత్తులకుగాని ప్రభువుల యానలకుగాని క్రైస్తవుల బోధలకుగాని లొంగక సంఘము యథాస్థితి నుండుటయే భేదములు శాశ్వతములనియు వానిని పోగొట్టు ప్రయత్నములు వ్యర్థములనియు స్పష్టపడుచున్నది.

వ్యష్టిజాతులకు సమిష్టిసంఘమునకుగల యంగాంగీభావమును సంపూర్ణముగ గ్రహించి, యగ్రజన్మమాత్రముననే యనధికారులు, గూడ శ్రేష్ఠత్వ మారోపించుకొని నీచులనువారిపై స్వారిచేయక, ధర్మరక్షణపరులై యొండొరులు కలియకపోయినను ఎల్లరు కేంద్రముతో సంబంధము కలిగియుండి సంఘ సమిష్టి క్షేమమును సాధించుట కర్తవ్యము.

అన్నివర్ణము తేవర్ణమును పరమావధిగ నుంచుకొని తత్సాంప్రదాయముల నాచారముల ననుకరింపజూచునో, ఏవర్ణము అన్యోన్యసంబంధములేని తదితరమైన వర్ణము లన్నిటితో సంబంధము కలిగియుండునో, ప్రకృతి శ్రేష్ఠత్వముచేతను నియమధారణముచేతను సంస్కారవిశేషములచేతను అన్నిటికంటె నుత్కృష్టత యేవర్ణమునకుగలదో యది సంఘమునకు కేంద్రమనందగు. ఇన్నాళ్లవరకు కేంద్రస్థానమందున్న బ్రాహ్మణుఁడా స్థానము నాంగ్లేయుల కొసంగినాఁడు.

శ్రోత్రియోత్తముల బాలకులు స్వధర్మమును వదలి యాంగ్లేయుల వేషభాషల నభ్యసించుటకు కేంద్రస్థానము మారుటయే కారణము. ఆర్యసాంప్రదాయములకంటె నాంగ్లసాంప్రదాయముల కెక్కుడు గౌరవము గలుగుటకిదియే కారణము. చండాలుఁడైన ‘గజకంటి రామాయ’కంటె, ఆంగ్లసాంప్రదాయ మవలంబించిన ‘యబ్రాము’న కెక్కుడు గౌరవమున కిదియే కారణము. కేంద్రస్థానము సంఘమునకు వెలిగా నున్నయన్నాళ్లు సంఘములోనివా

రొక్కరొక్కరే జారిపోయి సంఘము క్షీణించును. అన్యసాంప్రదాయముల లోనికి పోయిన హిందువుల, నందు ముఖ్యముగ బాహ్యజాతులఁ దిరిగి యార్యధర్మావలంబకులఁ జేయుట యవశ్యకర్తవ్యము.

అంగాంగీభావము సంఘమునకున్నదని గ్రహించని యగ్రజులు బాహ్యలను తమ యహంకారముచే పీడించుచు పిన్నకుంచములతో భక్ష్యములను కొలుచుచు ప్రక్కనున్న మాన్యములను గలుపుకొనుచు చేయరాని యన్యాయముల కొడిగట్టుకొనుచున్న విషయ మనుభవజ్ఞులకెల్ల విదితమే. కేంద్రస్థానమందలి మార్పులును అగ్రజుల కౌటిల్యమును రెండును జేరి, జాతికి వెన్నెముక యనందగు నంత్యజాతులను సంఘమునకు దూరముచేసి, మనకుగానివారినిగఁ జేసికొనుటకన్న యాత్మహత్య వేఱొండులేదు. ప్రత్యేకముగ వ్యష్టివర్ణముల నుద్ధరించి మార్గముల నెముకునప్పుడు సమిష్టిజ్ఞానముతోఁ జేయుట క్షేమకరము. నిరుద్ధత్వము జాతికంతకును ఘటించినను ముందంత్యజులను కూడగట్టుకొను నావశ్యకత యీనిరుద్ధభారతమను గ్రంథము కంఠోక్తిగ చాటుచున్నది. పరసాంప్రదాయ మవలంబించిన హిందువుల నెట్టులసంఘము లోనికిఁ జేర్చుకొనవలయునను విషయము అవశ్యవిచారణీయమైనను ఈయుపోద్ఘాతమునం దప్రస్తుతము. మనసునకు నాటునట్లు సంఘస్థితినంతను ఆదర్శరూపముగ నీచిన్నిపొత్తము ప్రతిఫలింపఁ జేయుచున్నది. వికారములను బాపికొని సంఘపటమును ధాతకల్మషముగ నొనరింపవలసిన యావశ్యకత సహృదయు లందరీగ్రంథమును జదివి తెలిసికొందురుగాక.

బెజవాడ.
౫-౫-౧౫ }

దంటు సుబ్బావధాని.

నిరుద్ధ భారతము.

ఉ. భారత వర్షమందు ఘనపండితుఁడై స్మృతికర్త మండలిన్
బేరు వహించినట్టి మనువే ద్విజ, బాహుజ, వైశ్య, శూద్రులన్
వారల జాతులే కలవు "నాస్తి తు పంచమ" యంచు మున్నె ని
ర్ధారణ చేసి చెప్పెను గదా! మరి దీని కిఁకేల తర్కముల్? ౧

ఉ. గీతను బోధ సేయు నెడఁ గ్రీడికిఁ గృష్ణుఁడు చెప్పలేద! నా
చేతనె నాల్గు జాతులు సృజింపఁబడెన్ గుణకర్మ భేదతా
హేతువుచేత నంచు; మన కెల్లను గీత ప్రమాణమే గదా!
బాతిగఁ జెప్పరయ్య! యిఁక పంచమ జాతి యదెట్లు వచ్చెనో? ౨

తే. మనువు మొదలైన పండిత మాన్యులెల్ల
వర్ణములు నాలు గనుచును వానిలోని
సంకర కులంబె పంచమ జాతి యనుచు
నిర్ణయింపరె? సంకరుల్ నేఁడు లేరె? ౩

తే. మాల లని, పంచము లటంచు, మాదిగ లని,
శ్వపచు లని, చెప్పఁగా రాని వారటంచు,
మరియుఁ జండాలు రని తోడి మానవులను
సిరలివేయుట సాంఘిక ధర్మమగునె? ౪

---

(౧) శ్లో॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్య స్త్రియో వర్ణా ద్విజాతయః
చతుర్థ ఏకజాతిస్తు శూద్రో నాస్తి తు పంచమః

మనుస్మృతి దశమోధ్యాయము.

(౨) శ్లో. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః.

భగవద్గీత.

క. శైలంబుల నివసించెడు
మాలరు లను నీచజాతి మనుజులె యిపుడీ
మాల లనఁ బడెడు వారని
చాలఁగఁ జెప్పెదరు గాదె? చారిత్రవిదుల్. ౫

క. అల్ల మతంగ మహాముని
తల్లజు సంతానమేగదా మాతంగుల్!
తెల్లముగ తెలుఁగు నుడి సం
పల్లాలసులార! వారె మాదిగలు సుఁడీ! ౬

---

(౫) కొండలలో నివసించు మాలర్ అను అనార్యజాతి వారే మాల లని ఆంధ్రదేశ చరిత్రకర్తలగు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు చెప్పుచున్నారు. (౬) మతంగ మహాముని సంతతియే మాతంగులనుటకు– "మతంగాజ్జాతాః మాతంగాః" అని లింగాభట్టీయము. మరియు "చడీ, కోపే" కోపము గలవారు చండాలురనియును లింగాభట్టీయమే చెప్పుచున్నది. మతంగమహాముని కోపిష్ఠియనుటకు నిదర్శనముగా శ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిలుగారు మానవసేవయం దిట్లు వ్రాయుచున్నారు. "మతంగుఁడు బ్రాహ్మణస్త్రీకిని మంగలివానికినిఁ బుట్టిన సంకరార్యుఁడు. బ్రాహ్మణునకును శూద్రునకును బుట్టినవానినిఁ జండాలుఁడని స్మృతులు చెప్పుచున్నవి. "శ్లో. శూద్రాదాయోగవః క్షత్తా చండాలశ్చాధమో నృణాం వైశ్య రాజన్య విప్రాసు జాయంతే వర్ణసంకరాః" మనుస్మృతి, దశమోధ్యాయము. అనఁగా శూద్రునివలన వైశ్యస్త్రీకి జనించినవాఁడు ఆయోగవుఁడనియు, క్షత్రియస్త్రీకి జనించినవాఁడు క్షత్తయనియు, బ్రాహ్మణస్త్రీకిఁ గలిగినవాఁడు చండాలుఁడనియు వీరు వర్ణసంకరులనియు నర్థము. అందువలననే మతంగుఁడును జండాలుఁడుగా లెక్కింపఁబడెను. మతంగుఁడు తాను వర్ణబాహ్యుఁడనని తెలిసికొని తపస్సుచే దానిని మాన్పుకొన గొప్పప్రయత్నమును జేసియు వ్యర్థమనోరథుఁడై యార్యావర్తమును వదలి దక్షిణాపథమును బ్రవేశించెను. మతంగుని గురించి విస్తా

తే. అల మతంగుఁడు ముక్కోపి యగుటఁ గతనఁ
గోపి చండాలుఁడనఁ బరగుట కతాన
నతఁడు చండాలుఁడయ్యె; సంతతికిఁగూడ
నరుసఁ జండాలురను పేరు వాడుకయ్యె. ౭

రముగాఁ దెలిసికొనఁగోరువారు మహాభారతము అనుశాసనిక పర్వములోని యింద్రమతంగ సంవాదమును జూతురుగాక! ఇతఁడు దక్షిణాపథమును బ్రవేశించిన మార్గము పారియాత్ర పర్వతము ననుసరించి నర్మదను దాటి వచ్చెనని తెలియుచున్నది. ఆర్యావర్తమునందు బ్రాహ్మణులతో సరిపడక నర్మదాతీరమునకు వచ్చెను. అచ్చట నపుడు గంధర్వులను జాతివారుండిరి. వారినాయకుఁడు ప్రియదర్శనుఁడు. వానికుమారుఁడు ప్రియంవదుఁడు. ప్రియంవదునితో మన మతంగునికి సరిపడక యాతనికి శాపమిచ్చి దక్షిణమునకుఁ దరలెను. ప్రియంవద మతంగుల వృత్తాంతము రఘువంశము 5 వ సర్గలోఁ గనుఁగొనవచ్చును. పిమ్మట మతంగుఁడు వాలి సుగ్రీవాద్యనార్య నివాసమగు ఋశ్యమూకమును జేరెను. అచ్చట మతంగునకు యోజనాయతమైన స్థలమలవడెను. అచ్చటఁ గొంతకాలముండిన పిమ్మట నాప్రదేశాధికారియగు వాలికిని మతంగునకును విరోధము సంభవించెను. ఈవృత్తాంతమును వాల్మీకి రామాయణము కిష్కింధాకాండ ౧౧వ సర్గలో చూడవచ్చును...... మొదట శూద్రునకును బ్రాహ్మణస్త్రీకిని జన్మించి వర్ణబాహ్యుఁడుగాఁ బరిగణింపఁబడి యుండినంతవాని మాటనుఁగూడఁ దిరస్కరించి పిమ్మట గంధర్వులతోఁ జేరియు వారితోడను గ్రుద్దులాడి తరువాత నార్యావర్తజనితులగు వాలి సుగ్రీవాదులను జేరియు వీరితోడను బోరాడిన మతంగునికి మనయార్యులు తెలుచు కోపము గలవాఁడు గానఁ జండాలుఁడనియు వర్ణమునకుఁ జెందనివాఁడు గాన వర్ణబాహ్యుఁడనియు గ్రామమునకుఁ జేరనివాఁడు గాన నంతేవాసి యనియుఁ జెప్పిరి. మఱియు, మతంగుఁడు బ్రాహ్మణికి క్షౌరకునివల్లఁ బుట్టినవాఁడై చండాలుఁడయ్యెను. పిమ్మట మహాతపస్వియై చండదేవుఁ డనిపించు కొనెను.

భారతము, అనుశాసనిక పర్వము.

క. ఏవపడక నీచమునక
వావిరి శునకములఁదినుచు శ్వపచులయిరి; అం
తేవాసులైరి పురముల
కావల వసియించు చుండునట్టి కతమునన్. ౮

తే. పరమ ఛాందసులైనట్టి బ్రాహ్మణులును
నియమవేళల వీరి పేరయినఁ గాని
చెప్పరాదన్న కతమునఁ జెప్పరాని
వారనుచుఁ బంచములకెల్లఁ బేరు కలిగె. ౯

ఉ. మానవులందు జాతిపరమావధు లున్నవి వాని తత్త్వమున్
గానక సంచరించిన వికారకులైచెడు జాతియెల్ల నీ
మానవధర్మమైన పరమార్థ మెఱింగినవారు కావునన్
ధీనిధులై వెలుంగు మన దేశపుఁబెద్దలు తొల్లి తద్దయున్
హీనకులంబులందు జనియించిన మానవులైన సద్గుణ
శ్రీనిధు లైనవారి నలుసుచేయక గౌరవ బుద్ధితోడ స
మ్మానపురస్సరంబుగను మన్నన చేసెడువారు భక్తులున్
జ్ఞానులు, మౌనులున్, గవులు, సాధ్వులు, యోధులు బ్రాహ్మజాతి చం
దాన రహించినందుల కుదాహరణంబులు పెక్కులున్న; వే
హాని జనింపలేదు మన హైందవసంతతి కందువల్ల, దే
శానికి మేలెకల్గె, మనజాతి గరిష్ఠత హెచ్చె నిప్పుడున్
మానక పూర్వికుల్ చనినమార్గమునన్ మన మేగుటొప్పగున్. ౧౦

(౮) "శ్వమాంసము (కుక్కమాంసము) దినువారు శ్వపచులు—" లింగాభట్టీయము—మరియు, శ్వపాకులనుటకు—శ్లో॥ క్షత్తుర్జాతస్తథోగ్రాయాంశ్వపాక ఇతికీర్త్యతే॥ క్షత్త యనువానికి ఉగ్రకన్యయందుఁ బుట్టినవాఁడు శ్వపాకుఁడు. శూద్రునివల్ల క్షత్రియ స్త్రీయందుఁ బుట్టినవాఁడు క్షత్త. క్షత్రియునకు శూద్రస్త్రీయందుఁ బుట్టినవాఁడు ఉగ్రుఁడు.

మనుస్మృతి దశమాధ్యాయము.

ఉ. ఆదిమభాషయై భువన మంతట రంజిలు దేవభాషయం
దాదిమహాకవీంద్రుఁడయి యాదిమహాకృతికర్తయై మహేం
ద్రాది సురార్చితుండగు మహామునిచంద్రుఁడునైన యమ్మహా
వేదవిదుండు వాల్మికి పవిత్రుఁడు మున్ను నిషాదుఁడేకదా! ౧౧

ఉ. వేదవిభాగమున్ జలిపె విశ్వము సర్వముఁ బ్రస్తుతింప; న
ష్టాదశ సత్పురాణములు శస్త్రమతిన్ విరచించె; సర్వలో
కాదరణీయమైన యితిహాసము భారతమున్ రచించె; న
బ్జోదరు నంశ సంభవము నొందెను వ్యాసుఁడు నిమ్నజాతుఁడే. ౧౨

తే. వ్యాసమునిచంద్రుఁ గన్న పరాశరుండు
మాలదానికిఁ బుట్టి బ్రహ్మర్షి యయ్యె
వేశ్యకును బుట్టి మాలెతఁ బెండ్లియాడి
యావసిష్ఠ మహర్షి బ్రహ్మర్షి యయ్యె. ౧౩

క. వేదవ్యాసునకును వే
శ్యోదరమున జన్మమెత్తి యుజ్జ్వలమతియై
యాదిమతత్త్వముఁ గనుఁగొని
తాదీపింపఁడె శుకుండు ధన్యుండగుచున్. ౧౪

మ. మునిచంద్రుండగు నవ్వసిష్ఠు సతియై, ముల్లోకముల్ మెచ్చ కీ
ర్తిని వర్తించి, లసద్గుణాఢ్య యయి, పాతివ్రత్యమాహాత్మ్యమున్

(౧౧) మహామహోపాధ్యాయ హరప్రసాదశాస్త్రిగారి వాల్మీకిచరిత్రము.

(౧౨) శ్లో॥ జాతోవ్యాసస్తు కైవర్త్యాః శ్వపాక్యాస్తు పరాశరః॥ భారతము. అరణ్యపర్వము. నీచజన్ములగు సత్యవతీపరాశరుల పుత్రుఁడు వ్యాసుఁడు—

భారతము. ఆదిపర్వము.

(౧౩) శ్లో॥ శ్వపాకీగర్భసంభూతో పితా వ్యాసస్య సత్తమః॥ భవిష్యత్పురాణము.
శ్లో॥ జాతోవ్యాసస్తు కైవర్త్యాః శ్వపాక్యాస్తుపరాశరః॥

భారతము. అరణ్యపర్వము.

(౧౪) భారతము, శాంతిపర్వము. దేవీభాగవతము, ప్రథమస్కంధము.

దనరారఁ బరతారయై పాలిచి మింటఁ దంపతీలోక పం
దనముల్ గాంచు నరుంధతీసతియుఁ జండాలాంగనారత్నమే! ౧౫

ఆ. భక్తవరదుఁడైన పండరిపురనాథుఁ
డతి నికృష్ట జాతుఁడైనయట్టి
నామదేవు భక్తికై మెచ్చి యాతని
యెంగిలన్న మారగింపలేద? ౧౬

తే. బ్రాహ్మణశ్రేష్ఠుఁడైన భార్గవుఁడు తొల్లి
ద్విజులులేని యొకానొక దేశమందు
సర్వసముఁడౌచుఁ గైవర్తజాతిజనుల
జందెములు వైచి విప్రులఁ జలుపలేద? ౧౭

తే. పంచములు మ్లేచ్ఛులును విష్ణుభక్తి మెఱసి
వైష్ణవులు పూజసేయు నాళ్వారులైరి
మంగయాళ్వారుఁ డొక మ్లేచ్ఛపుంగవుండు
మరి తిరుప్పాణి యాళ్వారు మాలవాఁడు. ౧౮

ఆ. క్షేత్రరాజమై పవిత్రస్థలంబై ప్ర
సిద్ధిఁ గన్నయట్టి శ్రీపెరుంబు

---

(౧౫) శ్లో॥ అక్షమాలా (అరుంధతి) వసిష్ఠేన సంయుక్తాధమయోనిజా।
సారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతామ్॥ (మనుస్మృతి)
స్త్రీభక్తవిజయము.

(౧౬) భక్తవిజయము. ఆచార్యసూక్తిముక్తావళి.

(౧౭) శ్లో॥ అబ్రాహ్మణ్యే తదాదేశే కైవర్తాన్ ప్రేక్ష్య ర్గవః
......యజ్ఞసూత్రమకల్పయత్.
స్థాపయిత్వా స్వకీయే స క్షేత్రే విప్రాన్ ప్రకల్పితాన్.
స్కాందపురాణము, సహ్యాద్రిఖండము.

(౧౮) సూక్తి ఆచార్యముక్తావళి.

దూరునందు మాలవారె రామానుజ
స్వామిరథము నడుప వలయుఁ గాదె! ౧౯

తే. అల్లమైసూరు రాజ్యంబునందు వెలయు
మేలుకోటను విష్ణుదేవాలయమున
నేఁడునుం గూడ సంక్రాంతి మూఁడునాళ్లు
పంచములె సేయుదురు గాదె స్వామిసేవ. ౨౦

తే. అల మహారాష్ట్ర దేశంబు నందు వెలయు
పండరి పురంబునను స్వామి స్యందనంబు
నుత్స వావసరంబుల నొప్పుమీఱ
నడుపువారలు గోసంగి నరులు గారె? ౨౧

క. పావనమగు పండరిపుర
దేవళమున మహారు లనఁగ, దేఢులనంగా
లేవే విగ్రహములు; మది
భావింపఁగ నవియు శ్వపచ ప్రతిమలు గావే? ౨౨

క. రామానుజ ధర్మస్థుఁడు
ధీమణి తుక్కోపితుండు తెలియ నవాచ్య
గ్రామణి గాఁడే? యాతని
స్వామిగఁ బ్రేమింపలేద వైష్ణవులెల్లన్? ౨౩

---

(౧౯) దుగ్గిరాల వేంకటసూర్యప్రకాశరావుగారి యుపన్యాసము. మానవసేవ.

(౨౦) "మైసూరు రాజ్యమునందలి మేలుకోట వైష్ణవదేవాలయమున సంక్రాంతి దినములలో మూఁడునాళ్లు మాలవాండ్రు దేవున కర్చకులుగానుండి బ్రాహ్మణులకు సహితము శఠగోపమును బ్రసాదము నిత్తురు." సూర్యప్రకాశరావుగారి యుపన్యాసము. మానవసేవ.

(౨౧) (౨౨) సూర్యప్రకాశరావుగారి యుపన్యాసము, మానవసేవ.

(౨౩) పండిత, రామభుజదత్తుగారి యుపన్యాసము.

క. రామానందుల శిష్య
బ్రాహ్మణులు మహమ్మదీయగణములకున్ శ్రీ
రామానుజమత మియ్యరె?
ప్రేమింపరె వైష్ణవులు పవిత్రులటంచున్? ౨౪

క. వనభూషణుఁడను విద్వ
న్మణి, విష్ణుస్వామి యనెడు మహనీయుండున్,
ఘనుఁడగు నింబాదిత్యుఁడు
మును మ్లేచ్ఛుల శుద్ధి చేసి పూజ్యత నిడరే! ౨౫

ఆ. పండరీపురానఁ బాండురంగ విభుండు
చోకమేళుఁడను శ్వపాకు భక్తి
మెచ్చి దర్శనంబు నిచ్చి సంభాషించి
కూర్మితోడ వాని కూడుఁ దినఁడె! ౨౬

తే. స్వాదులో చేదులో యంచు సంశయించి
యించుకించుక రుచి చూచి మంచి వెంచి
ఫలము లిడిన శబరి మూఢ భక్తి మెచ్చి
యలమి భుజియింపఁడే రాము డెంగిలనక? ౨౭

---

(౨౪) రామభుజదత్తుగారి యుపన్యాసము.

(౨౫) "నింబాదిత్యుడు కాశీనగరమున మహమ్మదీయ మతమును ఖండించి మహమ్మదీయులను శుద్ధిచేసి హిందువులలోఁ గలిపెను. హరిద్వారమందు విష్ణుస్వామియు మరికొన్నిచోట్ల వనభూషణుఁడును మ్లేచ్ఛులకుఁ బ్రాయశ్చిత్తము చేయించి హిందువులలోఁ గలిపిరి."

పండిత, రామభుజ దత్తుగారి యుపన్యాసము.

(౨౬) భక్తవిజయము.

(౨౭) వాల్మీకి రామాయణము.

తే. పంచముఁడు రోహిదాసుఁడు భక్తుఁడగుచు
జన్మపాత్రములందె యర్చనముఁ జేసి
విష్ణుసందర్శనము గాంచి విబుధుఁడైన
దేశికుఁడు మెచ్చ ధన్యుఁడై తేజరిలఁడె. ౨౮

తే. ఏకనాథుండు సద్భక్తలోకవరుఁడు
సాధు భూసురవర సమారాధనమున
ముందుగా మాలలకు నెల్ల విందుఁజేసి
యాదరింపఁడె దీన దయాళుఁడగుచు? ౨౯

క. నందుఁడు చిదంబరపురమున
నందుదయము నంది భక్తుఁడై సర్వజనా
నందుఁడు గాఁడే! పూజ్యత
నందఁడె యాతండు పంచమాగ్రణి గాఁడే! 30

తే. విష్ణుదేవుని భక్తుఁడై విబుధుఁడైన
యంత్యజుఁడె యెదురైన 'దాసోహ' మనుచు
వైష్ణవవరుండు సాష్టాంగవందనంబు
సేయవలె నంట తత్సాంప్రదాయము గద! 3౧

---

(౨౮) (౨౯) భక్తవిజయము.

(30) నందచరిత్రము

(3౧) శ్లో॥ వైష్ణవం వైష్ణవో దృష్ట్వా ప్రణమేద్దండవద్భువి.
వైష్ణవుఁడు వైష్ణవునిఁ జూచినంతనే దండప్రణామము చేయవలయును.

భక్తవిజయము.

శ్లో॥ యః పశ్యతి శుభాచారం వైష్ణవం వీతకల్మషం
యస్మిన్ కస్మిన్ కులే జాతం ప్రణమేద్దండవద్భువి.
శుభాచారపరుఁడును దోషరహితుఁడును నగు వైష్ణవునిఁ జూచినయెడల కుల
ముతో నిమిత్తము లేకయే వైష్ణవుఁడతనికి నేలమీఁద సాగిలఁబడి మ్రొక్క
వలయును.

భక్తవిజయము.

... పుస్తకభాండాగారము నెం.......... రాజమహేంద్రవరము

ఉ. క్షత్రియుఁడై జనించి బహుకాలము ఘోరతపంబుఁ జేసి లో
కత్రియముల్ భజింప సరిగాఁ బ్రతిసృష్టి యొనర్చి సృష్టికిన్
ధాత్రిసురత్వమున్ బడసి ధన్యతఁ గాంచిన గాధిరాజ స
త్పుత్త్రుఁడు మాలెతల్ తనకుఁ బుత్త్రికలే యని గారవింపఁడే! 3-౨

క. మారోపంతను నట్టి మ
హారాష్ట్రుఁడు భక్తగణమునందు బుధులచేఁ
జేరుపఁబడి పొగడొందఁడె?
దారగ నాతండు మాలెతను జేకొనఁడే;. 33

శ్లో॥ విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శుని చైవ శ్వపాకే చ పండితా స్సమదర్శనః,

విద్యావినయసంపన్నుఁడగు బ్రాహ్మణునియందును గోవునందును నేనుఁగు నందును కుక్కయందును దానిమాంసముఁ దినువానియందును బండితులు సమదర్శను లై యుందురు.

భగవద్గీత.

శ్లో॥ శ్వపచోపి మహీపాల విష్ణుభక్తో ద్విజాధికః
విష్ణుభక్తి విహీనస్తు యతిశ్చ శ్వపచాధమః.

శ్వపచుఁడైనను విష్ణుభక్తుఁడైనయెడల బ్రాహ్మణునికన్న నధికుఁడగును. విష్ణుభక్తిలేనివాఁడు యతియైనను శ్వపచునికన్న నధముఁడగును. భాగవతము.

శ్లో॥ చక్రాంకితభుజం దృష్ట్వా యస్తు తం నాభివాదయేత్
తిర్యగ్యోనిశతం ప్రాప్య విష్ఠాయాం జాయతే క్రిమిః.

ఎవ్వఁడేని చక్రాంకితభుజునిఁ జూచి యభివాదనంబు సేయకుండువాఁడు తిర్యగ్యోని శతంబునొంది నికృష్టమగు క్రిమి జన్మంబుఁ జెందును.

భవిష్యత్పురాణము.

(3౨) హరిశ్చంద్రోపాఖ్యానము, స్కాందపురాణము, మార్కండేయపురాణాదికములు.

(33) మహారాష్ట్రభక్తవిజయము—ప్రకాశరావుగారి యుపన్యాసము.
మానవసేవ.

క. తిరువళ్లూరు పురంబున
ధరణీసురునకును మాలెతకు నందనుఁడై
పరగిన కపిలుఁడు పావన
పురుషుండై ఋషులలోనఁ బూజ్యతఁ గనఁడే! 3౪

తే. మేటి పల్నాఁటి వీర కిరీటమైన
బ్రహ్మనాయఁడు గోసంగిపడుచు నందుఁ
గొడుకులను గాంచఁడే తనకాలమునందు
వన్నె వాసియు నతనికి సన్నగిలెనె? 3౫

ఆ. జాతిహీనుఁడైన జాబాలి పుత్త్రుని
సత్యకాముఁ డనెడు సచ్చరిత్రు
గౌతముండు బ్రహ్మజాతిలోఁ జేర్పఁడే
యెల్ల ద్విజులు దాని కియ్యకొనరె! 3౬

తే. మున్ను 1 వ్యాదకర్ముఁడను నొక్క పుల్కసుండు
క్షితిసురోత్తముఁడై ప్రకాశింపలేదె!
అధమజాతి 2 యులోపి బ్రాహ్మణుఁడు గురుఁడు
ఋషివరుండును నై తేజరిల్లలేదె! 3౭

తే. మున్ను యాగక్రియాలోపమునను బ్రహ్మ
రాక్షసత్వంబు నొందిన బ్రాహ్మణునకుఁ
గైశికీ గీత మహిమ నక్కజము గాఁగ
మనుజరూపం బిడఁడె? యొక్క మాలవాఁడు. 3౮

---

(3౪) ప్రకాశరావుగారి యుపన్యాసము. మానవసేవ.

(3౫) వీరభాగవతము, శ్రీనాథుని పల్నాటివీరచరిత్రము.

(3౬) ఐతరేయబ్రాహ్మణము.

(3౭) ౧ భవిష్యత్పురాణము ౨ ఐతరేయబ్రాహ్మణము,
ఋగ్వేదము పదియవమండలము.

(3౮) శ్లో॥ ఏవ ముక్త్వాతు మాతంగం రాక్షస శ్శరణంగతః……

క. ధర్మగతుఁడు కౌశికముని
ధర్మవ్యాధునిగృహంబుఁ దరియఁగ వాతం
డర్మిలిఁ బూజింపఁగ నా
నిర్మలుఁ డాయనఘుచేతి నీరముఁ గొనఁడే? ౩౯

ఆ. అల్ల రంతిదేవుఁ డాహారమొదవక
నీరములను బ్రాణి నిలుపఁ గోర
యున్నయంత మాల యొక్కఁడు తనవేఁడ
నుదక మిచ్చి వాని నోమలేదె? ౪౦

తే. పూర్వము ప్రసిద్ధిన జిత్తను భూపతిలకు
నందన కురంగి యను నొప్పు సుందరాంగి
మదగజము పాలుఁ గాకుండ మనిచినట్టి
మాల కొమరునిఁ బెండ్లాడి కాంచలేదె? ౪౧

శ్లో॥ యన్మయా పశ్చిమంగీతం స్వైరం కైశిక ముత్తమం
ఫలేన తస్య భద్రంతే మోక్షయిష్యతి కిల్బిషాత్

అను కైశికపురాణోక్తక్రమంబున బ్రహ్మరాక్షసునియందు యజ్ఞాంగలోపాగతదోషంబుఁ బరిహరించి రక్షించు పరమభాగవతోత్తమునికై పడి .... ఆచార్యసూక్తిముక్తావళి, తిరుప్పాణియాళ్వారుల చరిత్రము. భక్తవిజయము.

(౩౯) అరణ్యపర్వము, భారతము.

(౪౦) ఉ. అన్నములేదు కొన్ని మధురాంబువులున్నవి త్రావుమన్న! రా
వన్న! శరీరధారులకు నాపదవచ్చిన, వారి యాపదల్
క్రన్నన మాన్పి వారికి సుఖంబులు సేయుటకన్న నొండు మే
లున్నదె? నాకుదిక్కు పురుషోత్తముఁడొక్కఁడెసుమ్ము! పుల్కసా!

అనిచెప్పి రాజర్షియగు రంతిదేవుఁడు మాలవాని పాత్రలో నుదకము వోసెను.

భాగవతము.

(౪౧) కథాసరిత్సాగరము.

ఆ. మలయ సింహుఁబట్టి మాయావతి యనంగ
వెలయు కన్య తన్ను వలచి వట్టి
నుపహారుని మాల నుతు నుపలాలించి
వాని * ననుగమించి వరలలేదె? ౪౨

ఆ. ఉజ్జయిని పురాన నుత్పల హస్తుఁడన్
పేరి మాల వాని ప్రియ కుమారి
వలచి యా యవంతి వర్ధనుఁడను రాజ
సుతుఁడు పెండ్లియాడి సుఖముఁ గనఁడె? ౪౩

తే. చారుతరకీర్తి శ్రీహర్షచక్రవర్తి
సభను బాణ మయూరాది సత్కవీంద్ర
తుల్య సత్కార గౌరవాదులను గాంచి
తనరఁడె దివాకరుండు మాతంగజుండు? ౪౪

(౪౨) * అనుగమము = సహగమనము   కథాసరిత్సాగరము.

(౪౩) కథాసరిత్సాగరము.

(౪౪) ఇరువదియొకటవ కృష్ణా గుంటూరు మండల సంఘసంస్కరణ సభాధ్యక్షులగు కొ. వేం. లక్ష్మణరావుగారిట్లు చెప్పియున్నారు. "నేను కొన్ని దినములక్రిందట "హర్షచరిత్ర" మను మహారాష్ట్రగ్రంథమును జదువుచుండఁగా నొకవింతచరిత్ర గానవచ్చినది. హర్షచక్రవర్తి కాలమున "దివాకరుఁడను మాతంగు" డనఁగా మాదిగకులమువాఁడు గొప్పకవియైయుండెను. అతని విద్యామాహాత్మ్యమును జూచి శ్రీహర్షచక్రవర్తి యాతనిని బాణ, మయూరాది మహాకవులతో సమానముగాఁ దనసభయందు సభ్యునిఁగా చేర్చుకొనెను. అనఁగా మాతంగదివాకరుఁడు శ్రీహర్షుని యాస్థాన కవీశ్వరుఁడుగా నుండెను. రాజశేఖరకవి యిందునుగురించి యిట్లు వ్రాసియున్నాఁడు.

శ్లో. అహో ప్రభావో వాగ్దేవ్యాః యన్మాతంగ దివాకరః
శ్రీహర్షస్యాభవత్ సభ్యః సమో బాణమయూరయోః.

తే. హృద్యతరమైన గాంధర్వ విద్య యందు
నైపుణంబును జూపి యానంద మిచ్చి
శ్రీ హరిశ్చంద్ర చక్రవర్తికి మనంబు
వెతలు దీర్చిన వారు మాలెతలు గారె? ౪౫

ఆ. యామునార్య శిష్యుఁడై, పరిపూర్ణదే
శికవరేణ్య వలన సేవఁగాంచి
పెరియనంబి చేతఁ జరమక్రియలు గొన్న
మారనూరినంబి మాలగాఁడె? ౪౬

గీ. కాశికాపురి నాదిశంకరుఁడు విజ్ఞుఁ
డైన చండాలు వలన సుజ్ఞాన మెఱిఁగి
మెచ్చి యతనికి జగమెల్ల రిచ్చవడఁగఁ
బ్రేమ సాష్టాంగ దండప్రణామ మిడఁడె! ౪౭

క. మాలిన్యంబును దలఁపక
ధీలలితుండైన బుద్ధదేవుఁడు గురుఁడై
మాలని లాలింపఁడె! నయ
లాలిత కరుణావిలాస లాలసుఁ డగుచున్. ౪౮

ఆ. శుభ్రకీర్తి యగు నశోకవర్ధన చక్ర
వర్తి భిక్షువులగు పంచములను
భక్తిపూర్వకముగఁ బ్రార్థించి పూజించి
గౌరవించి గణుతిఁ గాంచలేదె? ౪౯

---

(౪౫) హరిశ్చంద్రోపాఖ్యానము, మార్కండేయపురాణము.
(౪౬) ఆచార్యసూక్తిముక్తావళి.
(౪౭) శంకరాచార్యులమనీషాపంచకము. శంకరవిజయము, విశ్వేశ్వరపర్వము.
(౪౮) బుద్ధచరిత్రము.
(౪౯) అశోకచరిత్ర.

తే. తొల్లి కణ్వమునీంద్రనందనుండు మ్లేచ్ఛ
దేశమైన యిగుప్తుకేతెంచి యచట
వేలకొలఁది మనుష్యుల వేదమతము
నందుఁ జేర్పఁడె? వారు పూజ్యతను గనరె! ౫౦

తే. వారిలోపలఁ బృథుఁడనువాఁడు క్షాత్ర
వంతుఁడై, భూమికాంతుఁడై మంతుకెక్క
మగధ రాజ్యంబు స్థాపించి మాన్యుఁడైన
మాగధుం డాతని కుమారమణియె కాదె? ౫౧

తే. ఎల్లహిందువులును నుపాసించు దేవ
గణములోపల మాతంగకన్య లేదె?
అల్ల మాతంగవంశజు లెల్లవారు
హిందువుల దైవముల నుపాసింత్రుగాదె? ౫౨

---

(౫౧) భవిష్యత్పురాణము.
(౫౨) శ్లో॥ మాణిక్యవీణాముపలాలయంతీం।మదాలసాం మంజులవాగ్విలాసాం
మాహేంద్రనీలద్యుతి కోమలాంగీం।మాతంగకన్యాం మనసా స్మరామి
శ్లో. మాతా మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ
కుర్యాత్కటాక్షం కల్యాణీ కదంబవనవాసినీ
శ్లో॥ జయ! మాతంగతనయే! జయ! నీలోత్పలద్యుతే!
జయ! సంగీతరసికే! జయ! లీలాశుకప్రియే! కాళిదాసు.
శ్లో॥ ....మతంగమునికన్యకాం మధురభాషిణీమాశ్రయే.
శంకరాచార్యకృత త్రిపురసుందరీస్తోత్రము.
శ్లో॥ జయ! మాత ర్విశాలాక్షి! జయ! సంగీతమాతృకే!
జయ! మాతంగి! చండాలి! గృహీతమధుపాత్రికే!
శ్యామలాస్తోత్రము, బృహత్స్తోత్రరత్నాకరము.
శ్యామలానవరత్నమాలాస్తోత్రాదిప్రమాణము లనేకము గలవు.

ఆ. దిక్కు మొక్కు లేని దీనుల శవములు
శ్వపచకులులె మోయ వలయునను
సర్వ ధర్మ శాస్త్ర చయ మేకముఖమై వి
ధింప దొక్కొ? బుధులు తెలియ రొక్కొ? ౫౩

క. మలయాళము తీరంబునఁ
బొలుపారెడు తులువ దేశమును బంచములే
నెలకొని యేలరె? రాజ్యము
నెలకొలుపరె మున్ను? శౌర్య నిరతులు గారే! ౫౪

క. నందుఁడను వాఁడు ప్రజలా
నందము నందంగఁ బాలనము సేయఁడె? ఆ
నందపురంబున నాతని
మందిర చిహ్నంబు లిపుడు మాత్రము లేవే? ౫౫

క. ఆనంగుని వంశంబున
కానందముఁ గూర్పఁ గనకుఁడను వాఁ డుదయం
బై నిఖిల విద్య లారసి
జ్ఞానియు సుకవియును నగుచు ఖ్యాతినిఁ గనఁడే? ౫౬

ఉ. మాలల కన్న నీచతర మానవులౌ కొరగారు వంశ భూ
పాలుర కన్యఁ గైకొనఁడె? పావనుఁడైన మయూర ధారుణీ
పాలుని పట్టి, మిత్రులుగ బ్రాహ్మణు లుండరె వారసన్నిధిన్
బోలఁగఁ బంచముల్ మరలఁ బ్రోన్నతి నొంది సుఖింపఁ బోలదే! ౫౭

---

(౫౩) శ్లో. అబాంధవం శవంచైవ నిర్హారేయు రితిస్థితిః.
(చండాలురు, శ్వపాకులు) బంధువులు లేక చనిపోయిన యనాథ ప్రేతము
నెత్తవలయును. ఇది వారలకు ధర్మము. మనుస్మృతి. దశమోధ్యాయము.
(౫౪) (౫౫) (౫౬) సూర్యప్రకాశరావుగారి యుపన్యాసము, మానవసేవ.
(౫౭) సూర్యప్రకాశరావుగారి యుపన్యాసము, మానవసేవ. "స్త్రీరత్నం
దుష్కులాదపి" మను స్మృతి.

ఆ. మందపాలుఁ డనెడు మౌనీంద్ర చంద్రుండు
కడు నికృష్టజాతి కన్య యయ్యు
సాధుశీలయైన సారంగిఁ బెండ్లాడి
యావసిష్ఠులీల నలరలేదె? ౫౮

క. భూవిశాల చంద్రుఁడగు వి
శ్వామిత్రుఁడు ఘోరతర తపశ్శక్తిమెయిన్
భూమిసురుఁడు, బ్రహ్మర్షి
గ్రామణి, ధీమణియునై ప్రశస్తినిఁ గనఁడే! ౫౯

ఆ భృగుమహర్షి చంద్రుకృపవల్ల బ్రహ్మర్షి
యయ్యె వీతహవ్యుఁ డనెడు రాజు
అవనిభర్తయైన యువనాశ్వపుత్రుండు
భూసురత్వ మొంది పూజ్యుఁడయ్యె. ౬౦

క. మేనకకు గాధిపట్టికి
మేనత్తయుఁ గణ్వ కూరిమికుమారికయై
రాణించు శకుంతల త
త్సూనుఁడు భరతుండు సుచరితులు గాలేదే? ౬౧

తే పూర్వమున ద్విజులకు నందు భూపతులకు
నాలుగవజాతివారె వంటలను జేయ
వాడుకయటంచు మునులును బ్రాహ్మణులును
సాపడెడువారనుచుఁ గృతుల్ చాటుఁగాదె? ౬౨

---

(౫౮) శ్లో॥ అక్షమాలా వసిష్ఠేన సంయుక్తాధమయోనిజా
సారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం॥ మను స్మృతి.
(౫౯) వాల్మీకి రామాయణము.
(౬౦) ౧ భారతము, ౨ భాగవతము.
(౬౧) భారతము.
(౬౨) భారతము, విరాటపర్వము. అవినోదము లేదని మను స్మృతి.

తే. చ్యవనుఁ డనుఋషి కులసతీసహితుఁడగుచుఁ
బోయి కుశికప్రభుని యంతిపురమునందు
సిద్ధమగు వంటకమును భుజించుచుండి
యచ్చటనె కాలమును బుచ్చెనఁగ వినమె! ౬౩

తే. క్షత్త్రవండినయన్నంబు క్ష్మాసురులకు
విందువెట్టించి తినఁడె గోవిందుఁ డల్ల
విదురు నింటను గుడువఁడే ప్రియముతోడఁ
గులముఁ జూచెనె కృష్ణుండు గుణముగాక. ౬౪

తే. ప్రాణములు పోవునట్టి యాపదలయందు
వేదవిదుఁడగు విప్రకులాదుఁడైన
జాతిహీనుల యన్నంబు సాపడినను
దోష మంటదనుచు స్మృతుల్ ఘోషలిడవె? ౬౫

ఆ. పూరిముఖ్య పుణ్య పురసప్తకముఁ జొచ్చి
హైందవులను బలిమి యవనులెల్ల
మ్లేచ్ఛులుగ నొనర్పఁ గృష్ణచైతన్యుల
శిష్యవరులు మరలఁ జేర్చుకొనరె? ౬౬

(౬౩) అనుశాసనికపర్వము, భారతము.

(౬౪) భారతము, ఉద్యోగపర్వము. శూద్రునకు రాచకన్యకయందుఁ బుట్టినవాఁడు క్షత్తయని మనుస్మృతి, దశమోధ్యాయము.

(౬౫) శ్లో॥ జీవితాత్యయ మాపన్నో యోన్నమత్తి యత స్తతః
ఆకాశమివ పంకేన న స పాపేన లిప్యతే॥

బ్రాహ్మణుఁడు (చచ్చిపోవునంతటి) ఆపత్కాలమందుఁ బ్రతిలోమజాతివాఁడు మొదలైన యెవని యన్నమును భుజించినను బురదయందలి యాకాశమువలె వానియందు గొంచెమేని పాప మంటదు. వామదేవ విశ్వామిత్రాది మహర్షులు దీనికుదాహరణము. మనుస్మృతి, దశమోధ్యాయము.

(౬౬) రామభుజదత్తుగారి యుపన్యాసము.

తే. చితస, చందను లనుపేర్లఁ జెలఁగునట్టి
యవనులను శుద్ధిజేసి హిందువులఁ జేసి
చిత్ర, చంద్రాఖ్యలను బెట్టి స్నేహభావ
మలర మెలఁగిరి మనపూర్వు లనఁగ వినమె! ౬౭

ఆ. వారుపుట్టినట్టి వంశంబులెయ్యవి?
వార లెంతజేసి వారలైరి?
జాతి యేదియైన నీతియే ముఖ్యంబు
నీతిలేకయున్న జాతిసున్న. ౬౮

తే. జందెములు దీసి పూర్వులు జాతి విడిచి
భ్రష్టులైనను ముందు తరంబు నరులు
ద్విజులుగావచ్చు శుద్ధులై తిరిగి యనుచు
మనువు మొదలైన వేత్తల మతముగాదె? ౬౯

...నరాయ పుస్తకభాండాగారము నెం.......... రాజమహేంద్రవరము

క. జననంబు చేతఁ జూచిన
జనులెల్లరుఁగూడ నేక జాతియె యనుచున్
మనశాస్త్రములు సమస్తముఁ
బెనురొద మినుముట్ట ఘోష పెట్టుటలేదే? ౭౦

(౬౭) జన్నూరు శాసనమునఁ గలదని భండార్కరుగారు వ్రాసిరని రామభుజదత్తుగారి యుపన్యాసము.

(౬౮) ఆపస్తంబ సూత్రములు, మనుస్మృతి.

(౭౦) శతపథ బ్రాహ్మణము, భగవద్గీతలు, భాగవతము, రామాయణము, భారతము, సాంఖ్యశాస్త్రము, బృహదారణ్యకోపనిషత్తు మొదలగునవి. ఒక యుదాహరణము.

శ్లో. న జాతిః పూజ్యతే రాజన్ గుణాః కల్యాణకారకాః
చండాల మపి వృత్తస్థం తం దేవా బ్రాహ్మణం విదుః.

భారతము, అశ్వమేధపర్వము.

క. ౧ హరినామ స్మరణము భవ
హరణము, ౨ శ్రీరామ నామ మను మంత్రము శ్రీ
కర పుణ్యాకరముగద ! యీ
తరణోపాయమునఁ బోవఁదగుఁ బంచములన్. ౬౧

తే. నాగరికు లైన యార్య లీభాగమునకు
రాక మునుపటి నుండి స్థైర్యముగ నుండి
ఆంధ్ర భూమికిఁ గాణాచు లైన మాల
వాండ్ర నిటుఁ ద్రోసి పుచ్చుట పాఁడియగునె ? ౬౨

మ. మనదేశంబున జన్మమెత్తి మన క్షేమంబున్ సదాకోరుతా
మనయంబున్ మన సంఘవృద్ధి కయి దాస్యం బొప్పగాఁ జేయుచున్
మన దైవంబులఁ గొల్చుచున్ మన మతామ్నాయ ప్రకారంబుగా
మనుచున్నన్ మనదేశ సోదరులె యన్మాటన్ విచారింపమే ! ౬౩

మ. మనకున్ సోదర వర్గ మాదురు సుఁడీ ! మాలల్ సహా; హిందు భూ
జననీ గర్భము నందె కాంచిరి సుఁడీ ! జన్మంబు; నీదేశ మం
దున సర్వేశ్వరు సత్కృపన్ గలుగు వస్తు వ్రాతమున్ బొందఁగా
మనతోఁ బాటధికారమున్నది సుఁడీ ! మాతంగపుంజాతికిన్. ౬౪

ఉ. దేవుఁడె కన్నతండ్రి జగతిన్ జనియించినవారికెల్ల; భూ
దేవియె కన్నతల్లి, యిప తెల్లము; మానవకోటి యెల్లరున్
వారికి నన్నదమ్ములు; అసత్యఘనత్వములున్ స్వభావముల్
కా; విఁక వర్ణభేదములు కాల్పనికంబులు; జాతిసీమలన్
లేవిః; వీనివల్ల లవలేశము లాభముఁ గల్గబోదు; ము
న్నీః ధివృత్తులన్ గురించియే నియమించిరి పెద్దవార; లే
తోరఁలఁజూచినన్ శుచికి దూరగులౌటనె మాలవారలన్
బోవిడనాడినారు మనపూర్వులు ప్రస్తుతదేశకాల పా
త్రావసరంబులన్ గని యుదారమనస్కులు దేశనాయకుల్

(౬౧) ౧ విష్ణుపురాణము, ౨ గరుడపురాణము.

దీవరు లీయభాగ్యులకు దిక్కయి నిల్చిరి, తొంటినీచఁపుం
భావము మాలిపోయినది పండితకోటికి; నేఁటికింకనున్
గేవలపూర్వపద్ధతుల కేలఁబోవఁ దలంచు పూనిక్క తా
నేపగనైన నేటి కెదురీదుటవంటిది; కాలమేగతిన్
బోవునొ తానునాగతినె పోవుటయే విదలక్షణంబగున్
గావున దేశ కాలముల కైవడులారసి నిమ్నజాతులన్
గావలులంచుఁ బోవిడక కారుణికోత్తములెల్లఁ బ్రోవరే ! ౬౫

సీ. ఊరిలోఁ గాపురముండ నీకుండుట
నీళ్ళ రేవులఁ జేర నీకయుంట
వీధిలో స్వేచ్ఛగా విహరింపనీకుంట
నీచభావముతోడఁ జూచుచుంట
పల్లెకూటములకు వెళ్లనీకుండుట
మోసాలలోపల ముంచుచుంట
వైద్యసాహాయ్యంబు పడయనీకుండుట
మతధర్మ నియమముల్ మప్పకుంట

తే. వాహనారోహణాది కౌతూహలములు
నాటకాలోకన వినోదనాదికములు
లేకయుండఁగఁ జేయుట లెక్కవెట్టఁ
గలమె? మాలలఁ బెట్టు నిక్కట్టు లకట! ౬౬

మ. మనదేశీయుల నేకజాతినరులన్ మాలిన్యమంచున్ విసున్
మనమే న్యాయము మాలఁద్రోచి, కరుణన్ మాయించి, స్వత్వంబు లె
ల్లను దుర్వృత్తిహరించి, హింసలిడుచున్; లాతుల్ వెతల్ బెట్టఁగ
న్గాని హా! హా! యని యంగలార్చెదము లోకుల్ విన్నచో నవ్వరే! ౬౭

చ. దయయును ధర్మమున్ గడపఁ దాఁచి చేలకోలంది యేండ్లు నుం
డియు నిటు మాలవాండ్రను గడించి వేదనలఁ బెట్టుచుంట యిం

తయాఁ బరిపాటిరై మనకు దారుణవృత్తిఁ గోఁచకుండఁగా
క యితరు లివ్విధంబుఁ బొడఁగాంచిన గుండెలువీఁగి చావరే! ౭౮

మ. నరజన్మంబిది యుత్తమంబనుచు నానాదేశవిద్వాంసులున్
వినుఁడీ రూఢియొనర్చినట్టి పలుకుల్ వ్యర్థంబుఁగావించి యి
ట్లరరే! మద్దిమృగాలు మానవులు వియ్యం బందుచున్నారు; భూ
సురులారా! దయఁజూచి పుల్కసులకున్ శుద్ధత్వమున్ జేర్పరే! ౭౯

ఉ. పావనులెల్ల మానవులఁ బాపులు పంచమ; లన్న నీచఁపుం
భావములోనఁ బంచముల భావనచేసిరి ఛాందసద్విజుల్;
కేవలపామరుల్ గనుక, కృత్రిమ మేమి యెఱుంగలేక, యీ
కైవడి కొప్పి, పంచములు గట్టిఁ గ్రించుల మంచు నమ్మి, స
ద్భావముతోడ నెంతొ భయము, భక్తి గడల్కొనఁగా ద్విజన్ములన్
దైవములంచుఁ, దమ్మెపుడొ ధన్యులఁ జేయుదు రంచు, నెంచుచున్
సేవలు చేయుచుండి తమ జీవిత మెంతయుఁ గష్టపుంజమై
చేవయు లావు నుం జెడఁగఁ జేవ్వశి, గిట్టడి, యాత్మగౌరవం,
చేవయు, లజ్జయున్ మరచి హేయగతిన్ జరియించియావగన్
పోవసి నొంచుచుండిరిది హా! యని నొవ్వరు భారతీయు లా
హా! విపరీతధర్మముల యాగడముల్! జననంబుచేత నే
పాపులుఁ బుణ్యులౌదురె! ప్రపంచమునందిటులెందు నేనియున్ ౮౦

ఉ. కాకులఁ బిల్లులన్ జెనకి కైకొనఁగాఁ గనుఁగొన్న యున్న మే
పాకును లేక భూనుకులె సాపడుచుందురు, విందు వెట్టఁగాఁ
బాకముచేసి రాములుగ వైచిన యన్నముఁ జూచి కుక్కలే
తాకిన సిగ్గుసేయరు కదా! కనరాదగు డాగి? లహ్హహా! ౮౧

గీ. రాళ్ల నప్పులఁ గనుఁగొని రహిని మ్రొక్కి
చెట్టులను బుట్టలను బూజచేయునట్టి
హిందువులు తోడి నరులను హీనులనుచుఁ
దలఁగఁ ద్రోయుట మతవిరుద్ధంబు గాదె? ౮౨

తే. ఈశ్వర ప్రతిరూపమై యెసఁగు నరుఁడు
నరుని కగు నవమాన మీశ్వరునిఁ జేరు
మానవుల నవమానించు హీననరుఁడు
పాత్రుఁడగు నీశ్వర ద్రోహ పాపమునకు. ౮౩

చ. తెలివిఁ దొలంగియున్న దురదృష్టులు, నీచులు, గర్భదాసులన్
బలితఁపు దైన్యదుర్గతుల బాములనొందెడు మందభాగ్యులన్,
మలినులు, మానహీనులగు మాలలు సోదరులంచు నోటితోఁ
బలికిన, వీనులన్ వినిన భారతకోటికి సిగ్గు గాదొకో? ౮౪

చ. మనువున కప్రతిష్ఠ, ఋషిమండలికెల్లను నల్లముక్క, చ
క్కని మన వేదశాస్త్రముల ఖ్యాతికిఁ దెచ్చిన మచ్చ, ధర్మఁపున్
ఘనులయి వన్నెఁ గన్న మతకర్తల కీర్తికళాకళంక మీ
యనుచిత వృత్తిఁ బోవిడిచి యార్యు లఖండయశంబు నొందరే. ౮౫

సీ. ఒడలిపై చర్మమే యొలిచి దానము చేసె
నసఘుండు కర్ణుఁ డెందవతరించె?
పులుఁగుకై మేని కండలు కోసి యిచ్చిన
శిబి మహాదాత యే క్షితినిఁ బుట్టె?
ఎసఁగొంకులేక వెన్నెముకనే యొసఁగిన
ఘనుఁడు దధీచి, యెక్కడ జనించె?
పసుపుఁ బట్టులతోడఁ బ్రాణమే యిచ్చిన
జీమూతవాహుఁ డేసీమఁ బొడమె?

తే. అట్టి యీ "పుణ్యభూమి" యం దక్కటకట!
యగ్రజాతుల వారు మాహాత్మ్యంబు కతన
సాటి మానిసులను బానిసలను జేసి
గాసి నొందింపు చున్నా రకారణముగ. ౮౬

సీ. పసులు లే లక్ష్మించి క్లవసాయ మొనరించి
యూర్వినిఁ బండించు మన్నవారు

ప్రీతి మీఱఁగ మంచి పాదరక్షలొసంగి
యురు సౌఖ్యమును గూర్చు చున్నవారు
ప్రతి గ్రామమున మృత పశు కళేబరముల
నోర్మిమైఁ దొలఁగించు చున్నవారు
గ్రామ రక్షణమునై యామికత్వము భద్రి
మెప్పారఁ గావించు చున్నవారు
ఆ. ప్రీతిమై ననాథ ప్రేత సంస్కారమ్ము
లెన్నియెడలఁ జేయు చున్నవారు
మనకు మేలు గూర్చు మాలల విడనాడఁ
దగునె! యిది కృతజ్ఞ ధర్మ మగునె! ౧౭

ఉ. వెన్నునుగొట్టువారి నవివేకత తాతను మొత్తునట్లుగా
నన్నిఁటికిన్ సదా మన సమాశ్రయమున్ మదిఁగోరియున్న యా
పన్నుల నీయమాయికులఁ బంచములన్ దయమాలి యీగతిన్
బన్నము లొందఁజేయుటలు భావ్యమె? భారతులార! చెప్పరే! ౧౮

సీ. చాలినంత వెలుంగు, గాలియు నచ్చు వి
శాలమై తగుప్రదేశాలు లేక
కఱవురోజులలోనఁ గాయ, కసరుఁ, దూడు,
దుంపయే కాని మెతుకులు లేక
ముఱుగుకాల్వలఁ బెద్దమిటికి గుంటలలోని
నీరుఁదక్కఁగ మంచి నీరు లేక
ఎండవానలనుండి హిమవాతములనుండి
రక్షింపఁజాలు వస్త్రములు లేక
గీ. జాడ్యములు పుట్టి యేటేట శ్వపచకులము
నాశనముఁ జేయుటయెగాక దేశమెల్ల
నంటువ్యాధులు వ్యాపించి యఖిలజనుల
ప్రాణములు దీయుచున్న వీపలుకు వినరె! ౧౯

సీ. మాల మాదిగలును మనవంటిమనుజులే!
వారి ప్రాణము మన ప్రాణమొకటె!
సర్వావయవములు సర్వేంద్రియములును
సర్వమానవులకు సమముగాద?
నీరమాహారము నిద్రయు మనకును
వారికిఁ గూడ నావశ్యకములె!
వారల దేహంబు వలె మన దేహంబు
రక్తమాంసాదుల రాశియగును!
తే. మోదఖేదాలు, సుఖదుఃఖములును, మరియుఁ,
బుణ్యపాపాలుఁ, గలిమిలేములును సరులె!
ఉభయులకు హెచ్చులొచ్చు లేమున్నవింక?
మనసు మౌర్ఖ్యంబునెనసి కల్పించుటయుగాక! ౨౦

సీ. మాల మాదిగలకు మనకున్న యట్టులే
కలదు సుండీ! బుద్ధి; కలదు తెలివి
ఆశలెల్లను గల వాసక్తికలదు ఉ
త్సాహ శక్తియును దీక్షయును గలవు
కల దోర్పు నభివృద్ధి కాంక్షించు సద్గుణో
త్కర మెల్లఁ దక్కువగాక కలవు
కలిగియు ఫలములేక నశించుచున్నవి
మన మంతరాయముల్ వేసికతన
తే. వారలును వృద్ధి నొందంగ వలయునన్న
భగవదుద్దేశ్యమును గూడ భంగమయ్యె
భారతాభ్యుదయమున కపాయమైన
భంగము ఘటిల్లె మన స్వార్థపరతవలన. ౨౧

సీ. భక్తి ప్రపత్తుల భాసిల్లఁగలరంచు
నమ్మింప మాలవైష్ణవులు సాక్షి!
శౌర్యతిరిక్తాది చాతుర్య ధుర్యులఁటంచుఁ
బ్రకటింప మాలనాటకులు సాక్షి!
జవ సత్వ ధైర్యాతి శౌర్యంపు లని చాటి
చెప్పంగ మాల మాష్టీండ్రు సాక్షి!
కరకౌశలాది శ్రీకర గుణాఢ్యు లఁటంచు
వాచింప మాలశిల్పకులు సాక్షి!
తే. సకల సుమనోవినోదన చర్యలందు
వలఁతులన మాల దేవరవాండ్రు సాక్షి!
బహుళతర రాజ్యకార్య నిర్వహణశక్తి
శాలులన మాలయుద్యోగి జనము సాక్షి! ౯౨
ఉ. పోలిన చాకచక్యమున భూముల సేద్య పనూలు చేయుచున్
గ్రాలుచు నుండిరేకద! మరాట ధరిత్రిఁ; ద్రిలింగధాత్రిఁ బూ
ర్వాలురు గూర్చినట్టి ధనరాసులు కోశముఁజేర్తురే కదా!
మాలల యోగ్యతన్ దెలుప మానితవృత్తము లివ్వి చాలవే? ౯౩
సీ. ఎందఱు కపిల మునీంద్రు లీమాలల
యం దుద్భవించి పెంపొందువారో?
ఎందఱు నందనరేంద్రు లీపంచము
లందు జన్మించి చెన్నొందువారో?
ఎందఱు కనకకవీంద్రు లీమాతంగు
లం దుదయించి సొంపొందువారో?
ఎందఱు శ్రీపాణిదంద్రు లీగోసంగు
లందు జనించి చెలువొందువారో?

తే. ఎందఱెందఱ రుంధతు లీనిషాదు
లం దవతరించి సత్కీర్తి నొందువారో?
ఏపుగ ననీక మాలల హిందుజాతి
స్వార్థరతి నాత్మనాశంబు సలుపుకొనియె. ౯౪
ఉ. ఆరయ హిందుదేశమున నైదవభాగము నిమ్నజాతు లు
న్నారు గదా! నిరంతరము నైచ్యఁపుభావముతోడఁ జూచినన్
వారలు వైరమూని మనపైని; మతాంతరులై, ద్విధాత్వమే
పారఁజరించినన్ మరల భారతవర్షము వృద్ధిఁజెందునే. ౯౫
ఆ. సర్వ భారతీయ జాతీయతావిని
ర్మాణమునకు యవన క్రైస్తవులయు
స్నేహ మవసరమని చెప్పుచుండియు హిందు
జాతిఁ జీల్చివేయ నీతియగునె? ౯౬
సీ. నరుని శరీరంబునకును మస్తిష్క మెం
తటి యగత్యంబొ పాదములు నంతె!
మెదడు లోపించిన మొదలె జ్ఞానము లేదు!
పదములు లేకున్న మెదల రాదు!
సంఘంబునకు నగ్రిజాతి ముఖ్యతరయెంతొ
కడపటి జాతి యక్కఱయు నంతె!
అంగంబులకు రక్త మాధార మెట్టులో
జాతుల కెల్లను జ్ఞానమట్లె!
ఆ. సంఘదేహమెల్లఁ జక్కఁగా లేకున్న
సంఘమంత కార్తి సంఘటిల్లుఁ
గాన జాతు లెల్ల జ్ఞానంబు నొందక
ముక్తి లేదు సంఘమునకు నిజము! ౯౭

ఉ. గోవులయందు హిందువులకుం గల భక్తియు, మ్లేచ్ఛకైస్తవుల్
గోవధఁజేసి మాంసమును గోరభుజించుట తెల్లమే కదా!
కేవల పాపచిత్తులని క్రించుఁదనంబు వహించి మాలలం
గ్రేవలఁ జేరనీక యుడికించిన వారలు తన్మతస్థులై
గోవులఁ జంపి మాంసమును గొంకక జంకక మెక్కుచుంటచే
గోవధ నాఁడు నాఁటికినిఁ గోట్లకొలందిని వృద్ధిఁజెందె; హా!
గోవులయందు భక్తిగల కోవిదులైనను మాలవారలన్
బావులగాఁ దలంప కతిపావన భావులఁజేసి ప్రోవరే! ౯౮

చ. జగమునఁ దోడి జాతు లటు సర్వవిధంబుల వృద్ధినొందుచున్
సొగసుల దొంతులై మిగుల శోభిలుచుండఁగఁ దేజుదక్కి యీ
వగ మనజాతి యార్తివడి వాసి దొఱంగుటకున్ గతం బిటుల్
పగగొని మాలలన్ బఱచు పాపఫలంబునకన్న నున్నదే! ౯౯

ఉ. తాలిమితోడ నీశ్వరుని దర్శనమున్ బొనరించు పొంటె పాం
చాలమునందు నూనరుల సంజ్ఞను నొప్పెడు మాలజాతి దే
వాలయమున్ జొరంగఁ దగుయత్నము సేయుచుటెఱింగి యగ్రవ
ర్ణాలెదిరించి నిల్చినఁ, బరస్పరవైరము హెచ్చి కోర్టులన్
వేలకొలంది విత్తమును వెచ్చము సేయుచుఁ బోరినన్ జయ
శ్రీలభియింపకున్కఁ గడు సిగ్గిలి బెగ్గిలి యేమిచేయఁగాఁ
జాలక, హిందుజాతియెడఁ జాల నసహ్యమునొంది, యెంతయున్
జాలినిఁజెంది, నూనరులు స్వామిక, సాంఘిక, గౌరవ స్వతం
త్ర్యలను గోలుపోయి సతతంబును సౌఖ్యము లేని జీవనం
బేల యటంచు రోసి, తమ బేలతనంబును మాలఁద్రోసి, పం
తాలు దలిర్పఁగా యవన ధర్మముఁ గైకొని, యొక్కమాటుగాఁ
జీలికపోయి మల్కలను జేరిరి నూర్లకొలంది మంది, పాం

చాలమునందె మేఘులను జాతికిఁజేరిన మాలలెక్కడన్
గ్రోలఁగ బ్రాణముల్ నిలుప గ్రుక్కెడు నీళ్ళను జిక్క కొక్కెడన్
మేలగు బావిలోపలను మ్లేచ్ఛులు హిందువులందు సర్వ వ
ర్ణాల మనుష్యులున్ గలసి బ్రాహ్మణ శూద్ర విభేద భావమున్
గాలికిఁ ద్రోలి మాధ్యమును గాలిచి శ్వేలిచిరేమొ యన్నటుల్
మాలిమితోడఁ ద్రోఁచుచు జలంబులు చేకొనుచుండఁ జూచి మే
ల్మేలని మెచ్చుకొంచుఁ జని మేఘులు తాము కూడ బావిలో
నీళులు చేదుకోఁదలఁచి, నెయ్యము మీఱఁగఁ జేరరాగ; న
గ్గోలు జనించి యెల్లరును గోల యొనర్చుచు నక్కటక్కటా!
కాలము కాలిపోయినది, కాని తలంపులు పుట్టుచుండెఁ, బో
గాలము వచ్చె మేఘులకు, గర్వము హెచ్చెను, కండ క్రొవ్వునన్
బాలికి వచ్చి కూపమును మైలయొనర్చిరి; యింతఘోర మే
కాలమునందునన్ గలదె? కార్యము లేదిఁక, వర్ణ ధర్మముల్
పాలన చేసికోఁగలుగు పాటి యుపాయము లేదు, నీమముల్
తూలక నిల్వవింక, ద్విజులున్ గులధర్మములన్ గణింప; రా
శీలము మాఱిపోయినది, చెల్లెను న్యాయము, నీతిలేదు, దౌ
ష్ట్యాలకు మేరలేదు, నలుసంతయుఁ బాసఁపు భీతిలేదు; హా!
కూలెను వేదధర్మమని కొందఱు కుయ్యిడుచుండె, నాలుకల్
గ్రోలుచుఁ గోపతాపములఁ గొందఱు శాపము లిచ్చుచుండఁ, గ
య్యాలకుఁ గాలుదువ్వుచు, గయాళితనంబున బాలకైదికుల్
రాలను రువ్వుచున్, మిగులరాయిడి సేయఁగఁ, దక్కువారలున్
గోలలు బూని క్రౌర్యమునఁ గొట్టుచుఁ దిట్టుచు వెంటనంటఁగాఁ
బోలదు! పోల దన్న యొక పుణ్యుఁడు సైతము లేక, దీనులై
కాలికొలందిఁ బర్వలిడి, గ్రక్కున నిండ్లను జేర యింక శ్రీ

వీలున హైందవ ప్రజలు పెట్టెడు బాధలనుండి తప్పుకోఁ
జాలుదు మంచుఁ జాలఁగ విచారణచేసి, యుపాయ మెంచియున్,
వేలకొలంది మేము లోకపెట్టున మ్లేచ్ఛమతంబుఁ జొచ్చి ధీ
శాలులు బ్రాహ్మణాది జనసంఘము తెప్పునఁ జిల్లఁబోవఁ జొ
ట్టాలయి, మిక్కిలై తగు పఠానులు సాయమువచ్చి నిల్వ, న
ద్వేల మదబ్ధిలో మునిఁగి తేలుదు, వేడ్కల నోలలాడుచున్
గాలము పుచ్చుచుంటిరి సుఖంబుగ; మేములు మ్లేచ్ఛులైనఁ గ.
ల్లలము లేదు కూపములలోని జలంబులు దోడువేళ; బం
గాళమునందు గోవధలు కారణముల్ గను మ్లేచ్ఛభారతీ
యాళికి సంభవించు కలహంబులలోపల సాయమూదుని లే
పాళికిఁ జేరకుండ నిరుపత్తుములన్ బయినుండి మాచుచున్
దాళము సేయుచుంటిరిగదా! శ్వపచుల్ గద వారలెల్ల! నీ
పోలిక వారితో మనము మూఢవివాదలు పెంచుకొన్నచో
పేర్లిడ హిందుజాతి? యతివేలఁపు సాంఘిక విప్లవంబునన్
గూలద హిందుదేశ? మిదికూడునె! తోడి జనంబు నవ్వఁగాఁ
బాలయి పోర హిందువులు? పాపఁపు నాశనదేవతా ముఖ
జ్వాలికరాళకీలలకుఁ జిక్కి నశింపద హిందుధర్మ? మిం
కేల విలంబముల్; తగిన కీలకముల్ గనిపెట్టి చక్కఁగా
మాలల సంస్కరించి తగు మన్ననచేయుచు దేశకాల పా
త్రాలను జూచి సద్విజవతంసులు గర్వముఁదక్కి, సభ్యదే
శాల మనీషులంబలె విశాలములౌ హృదయాలతోడుతన్
గ్రాలుదు, "నెన్నివర్ణములు గల్గిన హైందవులెల్ల నొక్కటే
మేలగు జాతి" యంచుఁ దమి మీఱఁగఁ జాటుచు హిందుదేశ ధ.
ర్మాలను నుద్ధరింపరె? సమస్త విధంబులఁ గీర్తి నింపరే? ౧౦౦

తే. క్రైస్తవ మహమ్మదీయ ధర్మంబులందుఁ
గలియు వారందఱును నీచకులము వారె
సాంఘిక స్వామ్య గౌరవాసక్తిఁ గాక
తారతమ్యం బెఱిఁగి చేయువారె వారు? ౧౦౧

గీ. వంగదేశీయు లిప్పు డీభంగపాటుఁ
గాంచి పంచములను గారవించుచున్న
వారు; మరియు, మహారాష్ట్ర ప్రజలుఁగూడ
యుక్తరీతినిఁ జేర్చిమించుచున్నవారు. ౧౦౨

ఉ. మాలకులంబు కన్నఁ గనుమాలము గల్గిన జాతులెన్నొ నై
మాలము గాగ నున్నను, సమస్త జనంబులు మాల వారినే
తేలిక చూపు చూడఁగ నుదే తగు కారణమేది యైన? నే
కాలమునందొ మాలలకుఁ గల్గెను నీచత; నాఁటి నుండియున్
జాలుగ వచ్చుచున్నయది చాలశకంబులనుండి, యెవ్వరి
జోలికి రారు, సత్యమును జూడఁదలంచిన యెవ్వరైన నీ
"మాలల కట్టు లేర్పడియె మైల"! యటంచును బల్కినేయు, మా
మూలఁగ వచ్చుచున్నదని మాల్గుట మాత్రమెకాని, యిట్టి దీ
మాలలయందు లోపమని, మాలలు చేసిన పాపమంచు, నీ
మూలము చేత మాలలను ముట్టఁగరా దను వారు లేరు; ఈ
వేళను మాలవారికినిఁ బెక్కులు హీనకులాల వారి కే
లీలఁ బరీక్ష చేసినను లేశము భేదముకద్దె? యింతకున్
మాలల నేచఁగాఁ బ్రజల మౌఢ్యమె హేతువు గాఁగదోఁచు; నిం
కేల నెటాలు దేశమునఁ దెల్లని వారికి నల్ల వారిపై
పేర్లికయున్న యీర్ష్యయును ద్వేషఁప్రబుద్ధియు లేదు గాన, నీ
మాలలవల్ల దోష మణుమాత్రము లేదని బోధ చేసినన్

12846

వేలము వెట్టిగాఁ బ్రజలు వేఁపక తక్కిన నిమ్న జాతులన్
మాలిమిఁ జూచి నట్లు మన మానక చూతురు కాన, సద్ద్విజుల్
మాలల పుట్టు పూర్వములు, మాలలు నీచతఁ గన్న హేతువుల్,
మూలము ముట్టఁగాఁ బ్రజకు బోధయొనర్ప రె? మేలుఁ గూర్ప రే?. ౧౦౩

ఉ. పామరులైన హిందువులు వందలు వేలును నన్యధర్మమున్
దాము గ్రహించుచుండుటకుఁ దత్కులమున్ మన యగ్రవర్ణముల్
వేమరు నీచభావమున వేసరఁ జేయుట హేతువైననున్
దామసవృత్తిమై బరమతస్థులు హిందుమతంబు మీఁదటన్
దీమస మొప్ప మోపు నపనిందలు సాయములౌను గాన ను
ద్దామయశంబుగన్న స్వమతంబు మహత్వము చాటి చెప్పి బో
ధామృతవృష్టి లోకమును దన్పి విమూఢుల సంశయంబులన్
శ్రీమహితాత్ములై తొలఁగఁ జేయరె? సత్య మెఱుంగఁ జేయరే? ౧౦౪

ఉ. జ్ఞానవిహీనతన్ శ్వపచ జాతుల కీదురవస్థ కల్గె; ను
జ్ఞానధనంబు విద్దియ యొసంగును కావున విద్య నేర్పినన్
మానవధర్మముల్ దెలిసి మానుగ వర్తిలి యీమతంగజుల్
మానవులై చరింతు రభిమానము మానము జ్ఞాన మేర్పడన్. ౧౦౫

గీ. ఈయుపాయంబుఁ దలఁచి దేశీయులందు
సంఘభక్తులు, సంఘసంస్కారపరులు
మాలలకు జ్ఞాననేత్రంబు మమత నొసఁగ
జతనములు సేయుచున్నారు శక్తికొలఁది. ౧౦౬

గీ. పంచముల దుస్థితినిఁ గాంచి పరితపించి
వారి దీనతఁ బాపఁగా గోరియున్న
సజ్జనుల సత్కృపను బాఠశాల లెన్నొ
వెలసినవి; యెల్లెడల నింక వెలయఁ గలవు. ౧౦౭

గీ. ఇతర దేశీయులగు క్రీస్తుమతము వారె
మాలల యభాగ్యతకుఁ జాల జాలిఁ జెంది
వారి బాగునకై శ్రమంపడుచునుండ
మన ముపేక్షవహించుట మంచిదగునె? ౧౦౮

చ. అరయఁగ నింగ్లదేశమునయందు వసించెడు నామ శూద్రులీ
తిరగతిలోని వారలె కదా! మనసంఘమువారు వారి నా
దరణము సేయకుండిన కతంబున నే కద! వేన వేలుగాఁ
దురకలఁ జేరి హిందువుల ద్రోహము నుండిరి మేఱమీఱుచున్. ౧౦౯

క. మలకలలోపలఁ గొందఱు
కలసిరి హిందువులు మఱియుఁ గ్రైస్తవులందున్
గలసి రిఁకఁ గలయుచుండిరి
వెలివేయుచు మన మగౌరవించుటవలనన్. ౧౧౦

చ. ఇతర మతంబులందు మన హిందువులందఱు చేరుచుంట యా
మతములలోన నుండు పరమార్థమెఱింగియె కాదు నుండి! ఈ
మతమున నెట్టిలోప మణుమాత్రము కద్దని కాదు నుండి! స
మ్మతముగ వార లందఱి సమానముగాఁ గనుచుంట; హిందువుల్
హితమతిఁ జూడకుంటయును హేతువు లింత యథార్థమెంతయున్.

చ. పరువుగ నెల్లవారి సమభావమునన్ మన మాదరింపమిన్
దఱచుగఁ బామరుల్ పరమతంబులలోపలఁ జేరుచుండి రీ
కరణినిఁ గోట్లకొద్ది ప్రజ క్రిన్నన నన్యులఁ జేరి పోయినన్
హరహర! దుస్సహంబగుచు హైందవసంఘము రూపుమాయదే? ౧౧౨

సీ. సర్వ సమత్వంబుఁ జాటుటచేఁ గదా!
క్రైస్తవ మతమెల్ల కడలనిండె
సర్వ సమత్వంబుఁ జాటుటచేఁ గదా!
బౌద్ధధర్మము జగద్వ్యాప్తి నందె

సర్వ సమత్వంబుఁ జాటుటచేఁగదా!
    ఇస్లాము మత మెల్ల యెడల వెలసె
సర్వ సమత్వంబుఁ జాటమిచేఁగదా!
    హిందూమతంబు నశించుచుండె

తే. ధర్మమణియైన హిందూమతంబు నందు
సర్వమంగళ మయ్యెనే సర్వసమత?
లేదు! లే! దది లేక పోలేదు! గాని
ఆచరణలేక "ఉండి లేనట్టి" యయ్యె. ౧౧౩

సీ. మన మెంత మాలల మాఁగఁద్రొక్కిన వార
    లౌన్నత్యమును బొందుచున్నవారు
దైవ సత్కృపను విద్యాభ్యాసమును జేసి
    యుద్యోగములు చేయుచున్నవారు
జ్ఞానంబు వడసి నాగరకత్వమున మించి
    యురుశుచిత్వము నొందుచున్నవారు
పరమతంబులఁ జేరి పరులప్రాపుననుండి
    సన్నుతులను జెందుచున్నవారు

తే. వారి కొక్కింత యధికార పదవి వచ్చె
నన్నఁ దల మీఁద వేల్పు లౌ మన్నవారు
వారి నిపుడేని మనలోనఁ జేరనీయ
నొప్పకున్న దేశమునకు ముప్పురాదె? ౧౧౪

సీ. ఆర్య సామాజికు లతిదయాదృష్టి నం
    త్యజులఁ బ్రోవఁగ దీక్షఁ దాల్చినారు
బ్రహ్మసామాజికుల్ ప్రబలానురాగులై
    వారిపైఁ దమ చూడ్కిఁ బఱపినారు

సమత దివ్యజ్ఞాన సామాజికులుఁగూడ
    వారిఁ గాచెడు కోర్కి మీఱినారు
రామకృష్ణ వివేక సామాజికులు సదా
    వారి యభ్యుదయంబె కోరినారు

గీ. అల బరోడా మహారాజ తిలకు వంటి
స్వపరిపాలిత సంస్థాన సత్ప్రభువులు
పిఠపురి సూర్యరాయాది పృథివి పతులు
వారి రక్షించు దారినే చేరినారు ౧౧౫

మ. కలయన్ జూచిన నెందు జమ్ములను దుంగల్ గాని వల్ చెట్లుఁ, బు
ట్టలునుం, గుట్టలు, గట్లు, మిట్టలును జూడన్ రాని కొల్లేటి భూ
ములలోఁ దోమలబాధఁ బాపుకొను నేర్పల్లేక ఘోరార్తిమై
నిలువన్ జాలని నోరులేని పసులన్ వీక్షించి డెందంబు వి
హ్వలమై సిల్వన నీరుగాఁ గరఁగి హా! హా! యంచు నిట్టూర్పు ల
గ్గలఁపుం జాలిఁ జెంది తత్పశులకున్ గందూతివారించి యె
వ్వలనన్ సౌఖ్యముఁ గూర్పఁ బెక్కుశిలలన్ బాతించి పుణ్యాత్ముల్
బలుపుణ్యాత్ముఁ డటన్న కీర్తిఁ గనె నెవ్వాఁ డావెసింహప్పరా
యలు జన్మించిన యాంధ్రదేశమునఁ గట్టా! యట్టి కారుణ్యమూ
ర్తులు, ధర్మాత్ము, లుదార సాహసులు, నీరుల్, కార్యశూరుల్, మహో
జ్జ్వలకీర్తుల్, సుచరిత్రు లెవ్వరయినన్ జన్మించి, యిమ్మందభా
గ్యుల, నీమాలల నుద్ధరించి, కృతకృత్యుల్గాఁ బ్రకాశింపరే? ౧౧౬

సీ. మనప్రభుత్వంబువా రనుకూలురై పంచ
    ముల నుద్ధరింపఁగా దలఁచినారు
పంచమ జాతికి బ్రాహ్మజాతికిఁ గూడ
    శాసనా లొకరీతిఁ జేసినారు

మాలల బడుల కిమ్ముడిగా ధనం బిచ్చి
ప్రోత్సాహమును జేయు చున్నవారు
అందఱితోడ న్యాయస్థానముల యందు
నన్ని స్వత్వము లిచ్చి యున్నవారు
తే. సరి సమానంబుగా నెల్ల జాతులకును
జన్మ బంధులు విధియించు చున్నవారు
ధూమశకటాదులను లోప మేమి లేక
యెల్లరికి నొక్క యధికార మిచ్చినారు. ౧౧౪

సీ. మనుపరే! యీదిక్కు మాలిన మాలలఁ
గరుణాంతరంగులై కాంచువారు
పెనుపరే! యీనిరుపేద మాతంగుల
దీన బాంధవదీక్షఁ బూను వారు
కావరే! యీకనికరఁపు బానిసలను
బరమ ధర్మాత్ములై పరగువారు
ప్రోవరే! యీలేళ్ళఁబోని మానిసులను
బ్రహ్మచారులై పాలుచువారు
గీ. ఆదరింపరె! యీశుని ఖాదనులను
సతత లోకోపకారులై బ్రతుకువారు
దాపుఁజేర్పరె! యీ చిరదాస్యయుతుల
నార్త రక్షణ శీలురై యలరువారు. ౧౧౫

తే. నిమ్న జాత్యుద్ధరణమన్న నీచజాతి
జనులకును జ్ఞానధనమిచ్చి జడతమాన్చి
మాంద్యమును మడ్డితనమును మాయఁజేసి
హైందవుల కెల్ల సభ్యత నలరఁజేసి
ప్రజలలో భ్రాతృభావంబుఁ బాదుకొలిపి
భారతకుటుంబమున కాత్మ బలముఁజేర్చి

యేకజాతీయతా భావ మెలయఁజేసి
తోడి మతములలోన హిందూమతంబు
నఖిల జాతులలోపల నార్యజాతి
గౌరవంబును సత్కీర్తి పేరుఁగాంచి
యభ్యుదయ మొందఁజేయు నుద్యమము గాని
సకల కులములు గలిపెడు చర్యగాదు. ౧౧౬

సీ. పంచమాదుల నుద్ధరించు ప్రయత్నంబు
జల్లి మాటలవల్ల జరుగఁబోదు!
ఉచితమై తగునట్టి యుత్తమ విద్యతోఁ
జర్మకారక పరిశ్రమము నేర్పి
తెలుఁగు సీమల నెల్లెడలఁ జర్మసామగ్రి
నిర్మించు శాలలు నిలుపవలయు!
నిలిపి చర్మఁపు వస్తువులు సిద్ధ పరిపించి
యన్యదేశ్య ప్రవాహ మాపవలయు!
తే. ఈవలయు! మాలలకు సౌఖ్య జీవనంబు;
నధికధనమూల మీకార్య మగుటకతన
నాంధ్ర సూర్యునివంటి యౌదార్య ధుర్యు
లీ మహోద్యమమున కూత మియ్యవలయు! ౧౧౭

సీ. నుడువలేదు! నుమండి! కడజాతి వారింట
భోజనంబులు సేయఁ బోలు ననుచు
పలుకలేదు! నుమండి! పంచమ జాతితో
స్నేహంబు లేప్రొద్దు సేయుఁ డనుచు
చెప్పలేదు! నుమండి! చేరి మాలలతోడఁ
బొందుగా వియ్యంబు లందుఁ డనుచు
ఆడలేదు! నుమండి! యంత్య వర్ణజులను
విందు వేడ్కలకు రావింపుఁ డనుచు

తే. ఆర్యనరులార! సహభోజ నాదికములు
సహజ సద్భావ సంపద సమము గావు!
ఐకమత్యంబు సమకూర్చి యలరఁ జేయ
సానుభూతియె యన్నింటికి సరి సుమండి! ౧౨౧

సీ. అన్ని జాతులకు విద్యాదానమును జేసి
జ్ఞాన సంపదఁ బెంపఁ బూనరయ్య!
ఎన్ని కులములున్న హిందువు లందఱు
నేక జాతి యటంచు నెంచుఁడయ్య!
నీచ వంశజు లెల్ల శౌచ, మారోగ్యంబుఁ
జెందు సాధనములు జేయరయ్య!
ఆపన్నులై యున్న యంత్య జన్ములకైనఁ
దోడు పాటొనరింపఁ జూడరయ్య!
తే. ఆర్య లేగిన దారుల నరయరయ్య!
ఉన్నతాదర్శమున దృష్టి యుంచరయ్య!
మనసులో భేద భావముల్ మఱువరయ్య!
హిందు జాతినిఁ బునరుద్ధరింపరయ్య! ౧౨౨

ఉ. మాలల భావికాలదశ మాన్యతరంబు, మహోన్నతంబు నై
కాఁగలదు; నిందు సందియముఁ గాంచఁగ నక్కఱ లేదు, దైవ మీ
లీలఁ బరీక్ష సేయుచుఁ జలింపక యోర్చుచుఁ దన్ను గొల్చు సం
శీలుర నుద్ధరించు నని చెప్పవొకో! మన వేదశాస్త్రముల్. ౧౨౩

గీ. మనము మాటను దక్కించుకొనక యున్నఁ
గార్య మాగదు, కాలమే గడవఁ జేయు
దేవుఁడే సాయమును జేయు దీన తతికిఁ
జేరి తోడ్పడరయ్య! దేశీయులార! ౧౨౪

ప్రార్థన.

ఉ. మాలల గోల భాగవతమా! మఱి భారతమా! ప్రసంగ; మా
కాలము వోవుటే ఫలము కాకిఁక పుణ్యము! పూరుషార్థమా;
"మాల లటంచుఁ జేకొనిన మాత్రనె పాపమువచ్చు" నంచుఁ బ్రా
ల్మాలక, మీర లీబయిసి మాలిన దీనుల నాలకింపుఁడీ!

నిరుద్ధభారతము.

:O:

సీ. సరస దయా సత్య శౌచ సంపదలొప్ప
వర్తింతు భూసుర స్వాములార!
ఘనమైన దేశపాలనశీలమున మించి
పరగెడి క్షత్రియ ప్రభువులార!
భాగ్యభోగ్యంబు లొప్పంగ దానకర్ణులై
వనరారు వైశ్యరత్నమ్ములార!
కాయకష్టమున దేశీయవృద్ధికి ధన
ద్రవ్యముల్ గూర్చు శూద్రవరులార!

గీ. దీనజనులము; మేము మీ దేశజులము;
ఆదివారము మీకు; మీ సోదరులము;
పతితు లైనాము; మాదు దుర్గతిఁ దొలంచి,
జ్ఞానధనమిచ్చి మముఁ బ్రోవఁ బూనరయ్య!

సీ. రాజ్యాంగ తంత్రజ్ఞ రాజి మెచ్చంగ ధరా
రాజ్య మేలిన మహారాజులకును
జ్ఞానప్రదాయక గ్రంథకోటినిఁ గూర్చి
సత్కీర్తి వడసిన సత్కవులకు
విజితేంద్రియత నొప్పి వీతరాగత మోక్ష
మార్గ దర్శకులైన మౌనులకును
సకల జీవన సౌఖ్య సాధనంబులు జూపు
లోకజ్ఞు లగునట్టి లౌకికులకుఁ

తే. దావలంబైన మావంశ మీవిధానఁ
గేవలంబైన దుస్థితిఁ గీడ్వడంగ
నావిలంబయ్యె మా మదు; లేవపడక
కేవలంజేర్చి, సత్కృపఁ బ్రోవరయ్య!

సీ. కుక్కలకంటెఁ దక్కువవార మైతిమా!
మమ్ము మీ వాడల మసలనీరు
కాకులకంటెఁ జుల్కనివార మైతిమా!
మమ్ము మీదవ్వుల మసలనీరు
పిల్లులకంటెఁ బాపిష్ఠుల మైతిమా!
మమ్ము మీయిండ్లలో మసలనీరు
దున్నలకంటె నెంతో నీచ మైతిమా!
మమ్ము మీ వాకిండ్ల మసలనీరు

తే. లేళ్ళకంటెను గోళ్ళ పొట్టేళ్ళ కంటె
మీకుఁ గొఱగాక పోతిమా! తాకనీరు
సుగుణమణులార! న్యాయంబుఁ జూడరయ్య!
మేము మీ సోదరులము మహాత్ములయ్య!

సీ. ఇలువీడి పయనంబు లేగుచుంచెడివేళ
నెదుర నేరికిఁ దారసిల్లరాదు
నాటకంబులు, సభల్, నవ్యవినోదముల్
వేడుకతోఁ జూడ వెళ్ళరాదు
పర్వవేళలనైన భక్తితో దేవతా
దర్శనంబును జేయఁ దలఁపరాదు
పదిమంది నడచెడు బాట గదా యందు
నడు వీథిలోనైన నడువరాదు

ఆ. ఊరి వారితోడ నీరాట రేవుల
స్నాన మాడరాదు, జలముఁ గొనఁగ
రాదు, మాట లాడరాదు శిష్టులతోడ;
మేము చేయు పాప మేమిటయ్య! ౪

సీ. శుచిలేదనుచు మమ్ముఁ జూడ రాదందురా
పరిశుభ్రతను మాకుఁ గఱపరాదె!
పరమమూర్ఖులు మీరు పనికిరారందురా
తెలివితేటలు మాకుఁ దెలుపరాదె!
సద్గుణంబుల మీరు సాటి రారందురా
మహిత బుద్ధులు మాకు మప్పరాదె!
కరము నీచులు మీరు కలయరాదందురా
నెఱతనంబును మాకు నేర్పరాదె!

తే. అతి దరిద్రులగుట రోతు మందురేని
సిరి గలుగు మార్గములు మాకుఁ జెప్పరాదె!
భూతదయ యుంచి, పటు సానుభూతి మించి
శ్రేయములు గూర్పరయ్య! దేశీయులార! ౫

సీ. మము మీరు వెలివేసి మన్నింప కుంటచే
నూరిబైటను మేము చేరవలసె
పరిశుద్ధతను మాకుఁ గఱపకుండుటచేత
మాలిన్యమున మున్గి తేలవలసె
చదువు చెప్పక మమ్ము వదలివేయుటవల్ల
నజ్ఞాన కూపమం దణఁగవలసె
నీతు లేమియు మాకు నేర్పకుండుటచేత
దుర్నీతిలోఁ బడి దొర్లవలసె

సీ. మన మతంబునఁ గల ధర్మ మర్మములను
జెప్పనికతాన నన్యులఁ జేరవలసె
కలసి చేదోఁడు వాఁదోడుగా మెలంగు
మమ్మిట్టు లుపేక్ష సేయ సేమమ్ముగలదె!

సీ. మడ్డివారని కన్నబిడ్డల నెందేని
ప్రేమింపకుందురే వెఱ్ఱిలేని?
క్రూరచిత్తులటంచుఁ గొడుకులఁ దయమాని
పోషింపకుందురే మూర్ఖులేని?
అప్రయోజకులంచు నాత్మసంతానంబు
విడనాడఁజూతురే వెడఁగులేని?
జ్ఞానశూన్యులటంచు సూనులఁ బగఁబట్టి
తెగనాడఁజూతురే ముగుదలేని?

తే. ఎట్టిలోపంబు లెన్ని చూపట్టుచున్నఁ
దలఁపక సహించి పరమశాంతము వహించి
కన్నబిడ్డలవలె నెంచి కరుణ నించి
మమ్ము మన్నించి పెంచరే! మాన్యులార!

సీ. చదువు గల్గినఁ గదా! సదసద్వివేకంబు
తోఁ జాకచక్యంబు తొంగలించు
ధనము గల్గినఁ గదా! ఘనతర వ్యవహార
కౌశల్యమహిమంబు కానుపించు
శిక్షగల్గినఁ గదా! చిర సాంప్రదాయక
సద్వర్తన స్ఫూర్తి సంఘటిల్లు
సాము గల్గినఁగదా! శాత్రవోద్యద్దర్వ
నిర్వాపణ ఖ్యాతి నివ్వటిల్లు
తే. మాకు చదువీక, ధనమీక, మంచి శిక్ష,
సాముఁ, గఱపక; పామరుల్, సోమరులని,
మందులని, పందలని మమ్ము నిందచేయ
నేమిఫల మున్నదయ్య! మాస్వాములార!

సీ. మారిషస్‌దీవిలో మర్యాదచేయక
యలుసు చేసినయంత నల్పులైరె?
సౌతాఫ్రికాలోన సమముగాఁ జూడక
నిరసించినంతనే నీచులైరె?
కనడా ధరిత్రిలో గౌరవింపక యవ
మానించి నంతనే హీనులైరె?
అమెరికా సీమలో నాదరింపక చిన్న
చూపు చూచిన మాత్రఁ బాపులైరె?
తే. భారతీయులు; వారి కెవ్వారు సాటి?
నాగరకులందు భరత సంతానమెల్లొ
భరతవర్షీయులందు శ్వపాకుల్లై!
ద్వేషభావంబు మాని శోధింపరయ్య!

సీ. పురములలోనఁ గాపురము లుండఁగనీక
నడిదారిలోపల నడువనీక
పదిమందితోఁబాటు బడులకుఁ బోనీక
పొగబండ్లలోఁ బొత్తు పొందనీక
కృషికార్యముల స్వయంకృషి యొనర్పఁగనీక
వాణిజ్య లాభముల్ వడయనీక
నీచులవలె నెంచి, నిర్దయత్వము మించి,
నానాగతుల నవమానపరచి
తే. మిమ్ము మమ్మును నొక్క చందమ్ముఁజేసి
కష్టపెట్టిన సౌతాఫ్రికనుల నెల్ల
దుర్ణయులటన్న మీరలే; వర్ణభేద
మూలమున, మమ్ము హింసింపఁబోలునయ్య! ౧౦

సీ. పరమభక్తిని మీరు పఠియించు శ్రీరామ
నామమంత్రమునె యెన్నఁడుఁ బఠించి
మరియాదగా మీరు ధరియించునట్టి చం
దముననే యెపుడు వస్త్రములు దాల్చి
గుఱిమీఱ మీరు గైకొనునట్టి శ్రీమణి
శ్రీచూర్ణములె ఫాలసీమఁ జేర్చి
అతిశయంబుగ మీర లాదరించెడునట్టి
సరణినే కేశపాశములు దాల్చి
తే. మీదు హిందూమతంబునే మిగులనమ్మి
తవిలి ముప్పదిముక్కోటి దైవతముల
సేవచేసెదు మమ్మిట్లు చేరకుండఁ
గొట్టుటిది ధర్మమే! ఆర్యకులజులార! ౧౧

సీ. అగ్రవర్ణములవా రధికులంచుఁ దలంచి
యతివిధేయతఁ జూపి నన్నినాళ్ళు
బ్రాహ్మణు లందఱుఁ బరమదైవములంచు
నతిభక్తితో మ్రొక్కి నన్నినాళ్ళు
బ్రాహ్మణ పాదతీర్థము పావనంబని
యతి మోదమునఁ ద్రాగినన్నినాళ్ళు
ద్విజు లెల్లరును గొల్చు దేవతాకోటినే
యతిహర్షమునఁ గొల్చి నన్నినాళ్ళు
గీ. దవ్వులకుఁ ద్రోలి; యన్యమతస్థులగుచు,
ద్విజుల, ద్విజదైవతంబుల ద్వేషబుద్ధి
గలిగి నిరసించువాఁడు, పుల్కసుల నెల్ల
గౌరవించెద రిది యేమి గడుసుఁ దనము? ౧౨

సీ. దూరదూరంబుగాఁ ద్రోలఁగు మండెడు వాఁడు
సరసఁ గూర్చుండంగ శక్తుఁడగును
మడివేళ స్మరియింపఁ బడరానివాఁడు హ
స్త స్పర్శమున కర్హతను వహించు
అవశంబుచే నైన నంటఁ గూడనివాఁడు
కలసి వర్తింప యోగ్యతను గాంచు
దర్శనంబున కైనఁ దగనట్టివాఁడు ని
త్రిత్వంబునకును బాత్రతను దాల్చు
గీ. క్రైస్తవుండైన మాత్రఁ బుల్కసకులుండు
మన మతంబున కటువంటి మహిమ లేద?
దురిత చరితులకెల్ల హిందూమతంబు
శరణ మిడలేదనుట దుర్యశంబు గాద! ౧౩

సీ. కాపురంబులు చేయఁగాఁ జొట్టుగుడిసెలే
కాని లోగిళ్ళు లెక్కకును లేవు
చెలఁగి కట్టంగ మాసిన చింపిగుడ్డలే
కాని వల్వలు కొంచెమైన లేవు
త్రాగంగ నూకల జావయు, గంజియే
కాని యన్నమును శాకములు లేవు
సొగసుగాఁ దాల్ప గాజులుఁ, బూసపేరులే
కాని బంగరునగల్ లేశ లేవు
గీ. పంట పండింపఁగా నూరివారిచేత
కాని సొంతంబు లెందును గానరావు
అకట! మా ఘోర దారిద్ర్య మొకరికైన
జాలి పుట్టింప దాయెనా? శ్రీలులార!. ౧౪

సీ. ఆకలి చిచ్చుచే నడలి చచ్చినఁగాని
మాలల కొక యన్నశాలలేదు
నోరెండుకొనిపోయి దోరుచున్నను గాని
మాలల కొక పానశాలలేదు
ఘోరరోగములచేఁ గూలుచున్నను గాని
మాలల కొక వైద్యశాలలేదు
అచ్చరాలను నేర్వ ముచ్చటైనను గాని
మాలల కొక పాఠశాల లేదు
గీ. దిక్కు మొక్కును లేక మ్రందినను గాని
మాలలకు నొక్క రక్షణశాల లేదు
దానవీరులుగల హిందుధాత్రియందు!
ధర్మహానియె మాలకు ధర్మమిడుట! ౧౫

సీ. మా మడ్డితనము మా మాలిన్యమును జూడ
దయ రాదటయ్య! సధర్ములార!
మా యవివేకత మా నీచతను జూడ
జాలి లేదాయెనా! సరసులార!
మా యిండ్లు వాకిండ్లు మా దరిద్రతఁ జూడ
హృదయంబు కరఁగదే! సదయులార!
మా వాలకంబులు మా దుస్థితినిఁ జూడఁ
గన్నీరు గారదే! యన్నలార!
గీ. మమ్ము మన్నించి యుద్ధరింపఁగను మీకు
బుద్ధి పుట్టక పోయెనే! పుణ్యులార!
మేము మీ సోదరులమన్న మేలిమాట
చిత్తమునఁ దోఁచలేద! దేశీయులార! ౧౬
సీ. వాత్సల్యమున 'నాత్మవ త్సర్వభూతాని'
యను పల్కు మనమునం దరయరయ్య!
అర్థిఁ 'బరోపకారార్థం శరీర' మన్
పలుకు మీ మదిలోన నిలుపరయ్య!
కరుణమైఁ 'బాపాయ పరపీడన' మ్మను
నీతి డెందమునన్ గణింపరయ్య!
సారిది 'సర్వే జనా స్సుఖినో భవం' తను
ధర్మంబు నెదలోనఁ దలఁపరయ్య!
తే. మాపయిని సర్వసమతను జూపరయ్య!
కూర్మి మెయి మాకు మేలొనఁ గూర్పరయ్య!
మమ్ము బాములఁ బెట్టక మనుపరయ్య!
మాకు సౌఖ్యంబు సమకూర్చి సాకరయ్య! ౧౭

సీ. మోయకున్నతె! మిమ్ము మోయునట్టులు మమ్ము
భూమ క్షమకు దీవి భూమిదేవి
మీకు వెన్నెలఁ గాచి మాకుఁ గాయుట లేద!
చలువల పరసీమ చందమామ
మీ మీఁద నే గాని మా మీఁద వీచఁడే!
సరస సౌరభశాలి చల్లగాలి
వెలుఁగు వేఁడియు మీకుఁ గలిగించి మాకీఁడె!
భవ్య సౌఖ్యకరుండు భాస్కరుండు
తే. కురిసి మీపైని మాపైనిఁ గురియకున్నె?
సకల సస్యావన సుకీర్తి జలదమూర్తి
దైవసృష్టికిఁ బక్షపాతంబు లేదు!
సృష్టి నీక్షించి తెలియరే! శిష్టులార! ౧౮
సీ. మీకుఁ బంటపొలాల మా కరణ్యములందు
నాహార వస్తువు లమరు నొక్కొ?
ఫల వృక్షములు రుచ్యఫలములు మీకిచ్చి
చేదుపండ్లను మాకుఁ జేర్చునొక్కొ?
నదులు శుద్ధంబైన యుదకంబు మీకిచ్చి
కసటు జలంబు మా కొసఁగు నొక్కొ?
మీకుఁ దియ్యనిపాలు మేకొల్పు గోవులు
పట్టినీళ్లను మాకు వదలునొక్కొ?
తే. పక్షి మీశాక పాకముల్ పచనపరచి
మాకుఁ బచనంబు సేయక మానునొక్కొ?
సృష్టిలో లేని పలుపక్ష మేల మీకు?
శిష్టజనులార! వేగ వర్జింపరయ్య! ౧౯

సీ. మామీఁద సోఁకి మీ మై మీఁద సోకదే!
గాలి కించుకయేని మైలగలదె!
మేము నిల్చినచోట మీరు నిల్చుటలేదె!
భూమి కొక్కింతేని ముట్టుగలదె!
మేము చేకొనువెన్క మీరు చేకొనలేదె!
యానీటికింతేని నంటు గలదె!
మేము ముట్టినదాని మీరు ముట్టుటలేదె!
యగ్గి కించుకయేని నెగ్గుగలదె!
తే. వాడరే! మేము వాడిన బాస మీరు
తాకరే! మేము తాకిన ధనము మీరు
విశదముగఁ జూడ వానికి నశుచి గలదె!
మాకు వెలి యెట్లు వచ్చెనో మాన్యులార! ౨౦
సీ. మీ తల్లిదండ్రులు మిమ్ముఁ గాంచినరీతి
మాతల్లిదండ్రులు మమ్ముఁ గనరె!
మీ మేనులందు మా మేనులవలె రక్త
పలలంబులే గాక పాలుగలవె!
కష్టసుఖాలు మీకాయంబులకె గాని
మాకాయముల కేమి లేకయున్నె!
సర్వేంద్రియంబులు సరిసమంబులు గాక
హెచ్చుగా బ్రహ్మ మీకిచ్చినాడె!
ఆ. ఒక్కటే కులంబు! నొకటే కుటుంబము!
నొకఁడె దేవుఁ! డాత్మ యొకటె! పుణ్య
మొకటె! పాప మొకటె! యొకటె పుట్టువు! మృత్యు
వొకటె! తెలియఁ డెల్లరికిని ద్విజాలు! ౨౧

సీ. పాఠశాలల మాల బాలకు లిరువంకఁ
గదియంగఁ గూర్చుండి చదువవచ్చు!
రైలులో, సంతలో, రహదారి పడవలో
మాలలఁ గలసి దిమ్మరఁగవచ్చు!
ఆసుపత్రిలోన, వంగళ్లలోన మా
తంగుల తీర్థంబు త్రాగవచ్చు!
క్రైస్తవ మతములోఁ గలసిన మాలఁ డు
ద్యోగియై రాగానె మూగవచ్చు!
తే. పంచములు తెచ్చి యిచ్చిన ఫలములైన
బ్రాహ్మణోత్తము లెల్ల సాపడఁగవచ్చు!
నీశ్వరునికైన నైవేద్య మిడఁగవచ్చు!
మాలలకు నిట్టివేళల మైలలేదె? ౨౨
సీ. కలుగరే! మాలో నఖండశౌర్యాఢ్యులై
రాజ్యంబులేలిన రాచవారు
పుట్టరే! మాలోన బుద్ధిసంపన్నులై
విద్యావిలాసంబు వెలయువారు
లేరె! మాలో యోగలీలా వినోదులై
ఘన తపోమహిమచేఁ గ్రాలువారు
నెగడరే! మాలోన నీతివిశ్రుతులై
శీల శాలితఁ బ్రకాశించువారు
తే. ఉదయ మొందరె! మాలోఁ బరోపకార
మానితవ్రతమున ధన్యులైనవారు
తమ్ముఁగల విద్యములకెన్నఁ దమ్ము వరగ
లోపమేమైన మాయందుఁ జూపఁగలరె? ౨౩

సీ. పొలిలు మాలక పాటు పడెడు వార మనంగ
విస్తరించిన సేద్యవృత్తి సాక్షి!
ఘన పరిశ్రమలందు గడిందేరితి మనంగ
మాలనూలను మేలిమాట సాక్షి!
బహుళ విద్యామర్మ పారీణుల మనంగ
ననవద్య హృద్య వాద్యములు సాక్షి!
విశ్వాసబుద్ధిచే వెలయువార మనంగ
జిరసమాగత రాజసేవ సాక్షి!
తే. నీతిచే వన్నె కెక్కిన జాతియనఁగ
మాయ మర్మంబు లెఱుఁగని మనను సాక్షి!
తక్కుఁగల వర్ణములకన్నఁ దక్కువనుచుఁ
దీసివేసిన పని యేమొ? తెలుపరయ్య! ౨౮

సీ. చెమటోడ్చి సేద్యంబు చేయువారము మేము
పంటలెల్ల భుజించువారు మీరు
పశువులనెల్లఁ గాపాడు వారము మేము
పాలు పెరుఁగుఁ ద్రాగువారు మీరు
పెద్దతోటలు వేసి పెంచువారము మేము
పండ్లారగించెడివారు మీరు
మెచ్చుజోడు లమర్చి తెచ్చువారము మేము
వానివల్ల సుఖించు వారు మీరు
ఆ. ప్రతిదినంబుఁ గష్టపడెడు వారము మేము
ఫలము లనుభవించువారు మీరు
వాడఁదఱఁచినారె! పనిముట్లవలె మమ్ము,
మనుజులనెడు మాట మఱచినారె! ౨౯

సీ. పాలేర్ల కియ్యంగ వలసి వచ్చిన కొల్చు
పిచ్చకుంచాలతో నిచ్చువారు
పాలేర్లు తీర్చెడు బదులు కొల్చును గొల్వఁ
బెచ్చుకుంచము లెంచి తెచ్చువారు
బదులిచ్చినట్టి యేఁబది కుంచముల కొక్క
పదిఁజేర్చి పద్దులు వ్రాయువారు
అక్క అక్కై కొంత యప్పిచ్చి తక్కువ
కూలి కెప్పుడు పనల్ గొనెడువారు
తే. మాలలకు సరిహద్దులో మాన్యమున్న
గడుముకొని తమ పొలములోఁ గలుపువారు
నగుచు నేడ్పింతురే! యిట్లు లక్కటకట!
రయితులార! దయారస రహితులార! ౩౦

సీ. పాలిచ్చినన్నాళ్ళు పాలించి యావుల
ముసలివంచును ద్రోసి పుచ్చినట్లు
స్వారికై యుపయోగపడు గుఱ్ఱములఁ బెంచి
పెద్దవానిని విడిచిపెట్టినట్లు
దుక్కి-కక్కఱకైన దున్నలఁ బోషించి
వృద్ధత్వదశయందు విడచినట్లు
బరువు మోసిననాళ్లు బ్రతికించి యెన్గుల
నగ్గుతనంబున వదలినట్లు
తే. పడుమఁదనమున మావల్లఁ బనులు గొనుచు
నకట! మాయౌవనం బెల్ల నపహరించి
బల ముడిగినంతనే మమ్ముఁ దలఁప రహహ!
రయితులార! దయారస రహితులార! ౩౧

సీ. చనుమానమునఁ జేరి చనుఁబాలు తెగఁద్రాగి
క్రుద్ధత్వమున బొమ్మ గ్రుద్దినట్లు
కొల్లఁగా నున్నపాలెల్లఁ బిండుక క్రోధి
కోపించి పొదుగును గోసినట్లు
ఫలములెల్లను దుల్చి యెలమిమై భక్షించి
క్రూరత్వమునఁ జెట్టుఁ గూల్చినట్లు
అక్కఱయయెందాక నందాక నిల్చి య
క్కఱఁదీరి సత్రంబుఁ గాల్చినట్లు

తే. కావలసినన్ని పనులెల్ల మావలననె
యిచ్ఛకంబులు పలికి చేయించుకొనుచుఁ
గడకు మే మెందుకను కొఱఁగామటంచు
గాసి యిడుట కృతఘ్నత గాదటయ్య! ౨౫

సీ. ఒజ్జయే శిష్యు మేలోర్వఁ జాలనియట్లు
కంచెయే చేన్మేయఁ గడఁగినట్లు
హారమే సర్పమై ప్రాణముల్ గొనినట్లు
గొల్లఁడే గొఱ్ఱెలఁ గోసినట్లు
తల్లియే పిల్లపై దయను దప్పినయట్లు
శరదమే నిప్పులు గురిసినట్లు
ఇష్టదైవమె యష్టకష్టంబు లిడినట్లు
మిత్రుఁడే మిత్తియై మ్రింగినట్లు

గీ. తల్లిదండ్రు లన్నఁదమ్ములుఁ దాతలు
దైవ మీరెయనుచుఁ దలఁచి నమ్మి
భయము భక్తి గలిగి పగలు రేలును మీకు
సేవచేయు మమ్ముఁ జెఱుపఁ దగునె? ౨౬

సీ. జీవహింసయె నిత్యజీవనంబుగ నున్న
కటికి వారలనైన గౌరవింత్రు
పడుపుఁ దనంబె యెప్పుడు వృత్తిగాఁ గల్గు
గడనకత్తెలనైన గౌరవింత్రు
లంచఁపుగడ్డి కొల్లఁగ మేయు దుష్టాధి
కారి పశులనైన గౌరవింత్రు
కల్లలే కూడుగాఁ గలిగి వర్తించెడు
గడును గొడ్డులనైన గౌరవింత్రు

ఆ. మంచివృత్తి గలిగి మానంబు విడువక
నీతి గలిగి సత్య నిరతి గలిగి
వెలయు మమ్ము నిట్లు వెలివేసి చుల్కనఁ
జేసి గాసిపెట్టఁ జెల్లునయ్య! 30

సీ. మేనెల్లఁ గడు నల్లనైనంత మాత్రాన
మనుజస్వభావంబు మాఱునొక్కొ?
మలినవేషముఁ దాల్చి మసలుచుండిన మాత్ర
స్వేచ్ఛాభిరతియే నశించునొక్కొ?
దారిద్ర్య దుఃఖార్త దశనున్న మాత్రాన
నాశాంకురములెల్ల నణఁగునొక్కొ?
కొనలేని దైన్యంబు ననుభవించెడు మాత్రఁ
బౌరుషశక్తి చల్లారునొక్కొ?

తే. జ్ఞాననేత్రంబు లేనిమాత్రాన సౌఖ్య
జీవనాపేక్ష చిత్తానఁ జేరదొక్కొ?
అకట! మా స్వామ్యములనెల్ల నపహరించి
హింసఁబెట్టెద రెట్లు సహింతుమయ్య! 30

సీ. జలిబీమ లెక్కఁడఁ జచ్చిపోవునో యంచు
నడుగులు మెల్లఁగా నిడెడువారు
త్రేగకుండిన పూవుఁ దెంపఁజేయాడక
కనులారఁగని తృప్తిఁగనెడువారు
మిగుల మగ్గియు చేలమీఁద రాలక చెట్ల
నున్న పండ్లను గోయనోడువారు
మోయఁజాలక నొచ్చునో యన్న భయమున
వాహనా లెక్కక విడలువారు
తే. దుష్టజంతులకైన శత్రువులకైనఁ
బట్టి వధియింపఁగాఁ గొంకువడెడువారు
సాధుహిందువు లట్టి నైజమును విడిచి
తోడినరులను హింసింపఁ గూడునయ్యా? 3౨

సీ. వర్ణముల్ మను వెన్ని వ్రాసెనో యొకమారు
ధర్మశాస్త్రంబును దడవరయ్యా!
మన పురాణంబు లేమనుచు బోధించునో
శ్రమయించ కొకసారి చదువరయ్యా!
గీతలోఁ గృష్ణుఁ డేరీతిగాఁ జెప్పెనో
తేఁడెద యొకమాటు చూడరయ్యా!
పూర్వచారిత్రిల పోకడెట్లుండునో
వినువక యొకతూరి వినకరయ్యా!
తే. ఎట్లు లీపంచమకులంబు పుట్టెనదియు
తప్పక యొఱింగినది యెల్లఁ జెప్పరయ్యా!
మీవలన చేర్పడిన జాతి మీర రోసి
పాలఁ దోలిన నది యెట్లు బ్రతుకునయ్యా! 3౩

సీ. మాకు వైష్ణవమిచ్చి మమ్ముద్ధరింపఁడే!
మాననీయుండు రామానుజుండు
మతధర్మములు దెల్పి మమ్మాదరింపఁడే!
శ్రీదయానందుండు చిరయశుండు
తన మతంబునఁ జేర్చుకొని గౌరవింపఁడే!
నానకు శుద్ధ విజ్ఞానమూర్తి
స్వమతంబు విడకుండ సమత మన్నింపఁడే!
యల వివేకానందుఁ డలఘు గుణుఁడు
తే. ధన్యులను జేయలేదె! చైతన్యులాది
గాన మతకర్త లేకసాధాద భక్త
లకట! మీరెట్లు విడనాడి యదయులగుచుఁ
జిన్నఁబుచ్చెద రది యేమి శీలమయ్యా? 3౪

సీ. కవికోకిలము తాత్త్వికవివేకి వాల్మీకి
యేవర్ణమున నుదయించినాఁడు?
మౌనిమండల పితామహుఁడౌ పరాశరుం
డేకులంబున జన్మమెత్తినాఁడు?
ధర్మసంవేది వేదవ్యాస మునిచంద్రుఁ
డేవంశమందు జన్మించినాఁడు?
ధన్యుఁ డవ్యాత్మవిత్తముఁడు మాన్యుఁడు శుకుం
డేగోత్రమున నుద్భవించినాఁడు?
తే. సత్యపతి జనియించిన జాతియేది?
రోహిదాసుండు పుట్టిన గేహమేది?
వారలెల్లరుఁ బూజ్యులై వరలలేదె?
కులము లేదని మహిమంబు గొలఁదివడెనె? 3౫

సీ. అభిమాన పుత్రికలని మాకుల స్త్రీల
గాధిరాజ సుతుండె గారవించె
తన సభాస్థాన మందునఁ బ్రవేశంబిచ్చి
యా హరిశ్చంద్రుఁడే యాదరించె
ఘనుఁడు మారోపంతుఁ డను మహాభక్తుఁడే
మాజాతి కల్లుఁడై మైత్రిఁ గూర్చె
పుడమి వేల్పులకంటె ముందు విందొనరించి
యల యేకనాథుఁడే యశముఁ దెచ్చె

తే. వారు మావంటి మాలలు గారఁటయ్య!
వారు మీవంటి సత్కులుల్ గారఁటయ్య!
మమ్ము వెలివేసి త్రోయ ధర్మమ్మఁటయ్య!
చిన్నఁబుచ్చక మముఁ జెంతఁ జేర్పరయ్య! ౩౬

సీ. అలఘు శాపానుగ్రహసమర్థుఁ డగు మతం
గమహర్షి మావంశకర్త గాఁడె!
ఘనతర జ్ఞానియౌ కపిల మునీంద్రుండు
మాకొలమ్మునకుఁ గన్నాకు గాఁడె!
నందవరమ్ము నందముగ నేలిన వీర
నందుండు మాకు నందనుఁడు గాఁడె.
వైష్ణవార్చనము లవ్వారిగాఁ గొను తిరు
ప్పాణియాళ్వారు మావారుగారె!

తే. కవికుల విభూషణంబన్న ఖ్యాతిఁ గన్న
కనక విబుధుండు మాకులాగ్రణియె గాఁడె!
మందులముఁ బందలముఁ గాము మంచివిద్య
నేర్పి యున్నత పదవులఁ నిలుపరయ్య! ౩౭

సీ. పల్నాటిసీమలోఁ బ్రబలయోధుండైన
కన్నమనీఁడు మాయన్న గాఁడె?
శ్రీహస్తినాస్థానసీమ సత్కవి దివా
కరుఁడు మాకూర్మి సోదరుఁడు గాఁడె?
యామునార్యుల శిష్యుఁడై యొప్పు మారనా
ర్నంబి మాకుల భూషణంబు గాఁడె?
భక్తరత్నంబుగా భాసిల్లు నల చోక
మేళుండు మాభ్రాతృవాళి గాఁడె?

తే. రామునత కురంగి కోడలై వాసిఁగనదె?
యల త్రిశంకుండు చుట్టమై యలరలేదె?
పూజనీయుల కెల్లను భాజనంబు
మాజనం బిది తెలియదే భూజనంబు? ౩౮

సీ. జగదేకపూజ్యురాలగు నరుంధతి సాధ్వి
భావింప మా యాడపడుచు గాదె!
ఇనకులోత్తమ పురోహితుఁడు సన్ముని వసి
ష్ఠుండు మాయింటి యల్లుండు గాఁదె!
సత్యసంధుఁడు హరిశ్చంద్రుఁ డాదిమసార్వ
భౌముండు మా పెద్దబంటు గాఁదె!
దొడ్డ మహారాజుబిడ్డ మాయావతి
మాయింటి కోడలై మలయలేదె!

గీ. పాండురాజ కుటుంబిని పరమపూజ్య
వృత్తిఁ గొంతెమ్మ మా కిలువేల్పు గాదె!
ఎన్నొ సంబంధములు మన కున్న విట్టు
లన్యులము గాము నమ్ముండి! ఆర్యులార! ౩౯

సీ. బ్రాహ్మణుండు, గురుండు, బ్రహ్మర్షివరుఁడు నై
తనరు వాల్మీకి మా తాత గాఁడె?
పరగు నుత్తరుఁడా యవంతివర్ధనుఁడు రా
కొమరుండు మా పెండ్లికొడుకు గాఁడె?
అల భృగుబ్రహ్మ వంశావతంసంబైన
పరశురాముండు మా భ్రాత గాఁడె?
తపసిరాయలలోన విపుల కీర్తినిఁ గన్న
జమదగ్ని మా పిత్రు సముఁడు గాఁడె?
* తే. రేణుకాదేవి మాకు మాతృమణి గాదె?
నామదేవుండు బంధురత్నంబు గాదె?
ఎంద ఱెందఱు మానవులందుఁ బుట్టి
పూతచరితులు గాలేదు పూర్వమందు? ౪౦,

సీ. శ్రీమత్పెరుంబదూర్ రామానుజస్వామి
తేరు లాగుదురు మావారు గాదె!
సంక్రాంతి మూఁడు వాసరములు వేలోత్కట
స్వామి సేవింతురు మావారు గాదె!
హైందవప్రజ లంద తారాధనలు సేయు
మాతంగకన్య మా నాతి గాదె!
ఆదిశంకరులకు నద్వైతవిద్యఁ బ్రో
సాధించె మాజాతి జనుఁడు గాదె!
గీ. పండరీపురమున విష్ణుభక్తులెల్ల
రహినిఁ బూజించు దేవులు మహాగుల నెద్ద
మహిమగల విగ్రహంబులు మావి గాదె!
అస్పృశ్యులము కామె! సత్కృతి; కార్యులార! ౪౧,

* మాతృరత్నాకరము, శ్రీదాశరథి రామము.

సీ. పంచదారలుఁ బాలుఁ బండ్లు పెట్టుచు ముద్దు
చిలుక లాలించు రాచిలుక మీఁద
రమణీయగతి కూఁడు లమరించి గారాము
గులుకఁ బెంచెదు నేఁడి గున్నమీఁద
పసిఁడి పంజరములోపలఁ బెట్టి చెలికార
మొలికించు నెమలి లేమొలక మీఁద
పులకించు మచ్చికల్ తొలికించి పలికించి
కులికించు గోర్వంక పిలుక మీఁద
తే. కలికి నల్లకారి పావురా పులుఁగుమీఁద
మురిపెములు గొల్పు కోయిల బోదమీఁద
చిలుకరించు దయారస శీకరములఁ
జలము విడనాడి మామీఁదఁ జల్లరయ్యా! ౪౨

సీ. అడుగలేదుగదయ్యా! కడిమిమై మీతోడి
స్నేహపరిధానోప గూహనములు
కోరలేదుగదయ్యా! కూర్మిమై మీతోడి
సంబంధ బాంధవ్య డంబరములు
వేఁడలేదు గదయ్యా! వేడ్కమై భోజన
ప్రతిభోజనాది సంభావనములు
ప్రార్థింపలేదయ్యా! భక్తిమై సహోదర
స్నేహప్రవేశ కోత్సాహవిధులు
తే. పరమతంబులఁ గలసిన పంచములకు
మానలేని నీచకులులైన మానవులకు
నెట్టి గౌరవమిచ్చి ప్రేమింతుమందు
రట్లు ప్రేమింపరయ్యా! మా స్వామ్యులార! ౪౩

సీ. పల్లెపాటములకు బాహాటముగవచ్చి
చనుత్రెకోనిచ్చినఁ జాలుమాకు!
అన్నిపీనులయందు నష్టంబులేకుండఁ
జరియింపనిచ్చినఁ జాలుమాకు!
నీళ్ళ రేవులలోన నిష్పంశయంబుగా
జలము చేకోననిండు! చాలుమాకు!
తోడి నీవకులాలతోఁ బాటు గామమ్ము
సభలకు రానిండు! చాలుమాకు!
తే. గౌరవముఁగోరి యిస్లాము క్రైస్తవాది
పరమతంబులఁ జేరిన పంచమాది
నరుల మన్నించునట్లు మమ్మరయుచున్న?
జాలు! నయ్యాదిరే పదివేలుమాకు! ౭౫
సీ. శతశాలయంబులు కరుణాలవాలులై
నెలకొల్పి దీనుల నిలుపరయ్యా!
పాఠశాలలు కృపాపరులై ప్రతిష్ఠించి
దివ్యవిద్యాశక్తిఁ దెలుపరయ్యా!
వైద్యశాలలు దయావంతులై స్థాపించి
యాపన్నులకు దారిఁ జూపరయ్యా!
కర్మాలయమ్ము లనుగ్రహముతో నిర్మించి
నిఖిల వృత్తులు మాకు నేర్పరయ్యా!
తే. స్వమత ధర్మంబులను ధర్మశాలలగుచు
మాకు వివరింపగదరయ్యా! మాస్వధర్మ
సరణి ననుకంప పెంపార సరిగ నేర్ప
రించి, బోధించి, మ మ్ముద్ధరింపరయ్యా! ౭౬

సీ. పంచముల్ చదువులోపలఁ బ్రవేశించినఁ
బాపేర్లు దొరకు టబద్ధమనుచు
శ్వపచులు శుచిగల్గి సంచరించెద రేని
పాకి వృత్తికి గల్గు భంగమనుచు
గోసంగు లెల్లరు గొప్పవారైనచోఁ
జన్మకారకవృత్తి జరుగదనుచు
మాదిగల్ ధనికులై మన్నింపఁబడుచున్న
చెట్టి చాకిరిమాట వట్టిదనుచు
తే. స్వార్థపరు లాడుదానికి జడియవలదు!
వృత్తులు వశించు ననుమాట ఉత్తమాట!
గొప్పకోలఁదుల వారుండు రెప్పటికిని
నాగరక సీమలె నిదర్శనములు మనకు. ౭౭
సీ. బాల్యవివాహముల్ బహ్వనర్థములకు
హేతువులగుట మీ రెఱుఁగరొక్కొ?
విధవావివాహముల్ విహిత కృత్యములంచు
నాత్మసాక్షిగ మీర లరయరొక్కొ?
నావికాయానం బనంతలాభప్రదం
బేయంచు మీర లూహింపరొక్కొ?
జాతిభేదములు దేశమును వర్ధిలనీక
నిలువరించు నటంచుఁ దెలియరొక్కొ?
తే. చేయుచున్నారు; చేయరు! చేయరారు;
తీసివేయరు; కటకటా! తెలిసి తెలిసి;
అంతరాత్మకు వ్యతిరేక మాచరింతురి;
దళిత ధృతులార! ఆచ[illegible]ర! ౭౮

సీ. ఆత్మరక్షణపరాయణు లుద్భవించిన
భరతవర్షము యిది! భక్తవరద!
శరణాగతత్రాణ బిరుదాంకులను గన్న
హిందుదేశము యిది! హృదయనాథ!
కరుణాసుధారస వరుణాలయులు మన్న
యార్యభూమియె యిది! యాదిదేవ!
లోకోపకారశీలురు జన్మమెత్తిన
పుణ్యఖండము యిది! పూతచరిత!
తే. ఆత్మవిదులైన మునిచంద్రు లవతరించి
పట్టిక్షేత్రమా యిది! యోమహానుభావ!
మాయొనర్చిన పాపకర్మములవలన
నిట్టు లయ్యెనె నేఁడు? యోగీంద్రగేయ! ౪౫
సీ. మన వేదశాస్త్రంబులను జెప్పఁబడినట్టు
లీశ్వరుం డొక్కఁ డుండేని గలఁడె!
కలఁడేని మాదు మొఱ్ఱల నాలకింపఁడె!
యాలించి మాయందు జాలిపడఁడె!
పడి వేగముగ రాఁడె! వచ్చి మాదుస్థితిఁ
గనులారఁ గాంచఁడే! కాంచి మమ్ముఁ
గావనెంచఁడె! యెంచి కష్టంబులెల్లను
నెడఁబాపఁడే! పాపి యూడులేని
ఆ. యమితకరుణతోడ నాదరింపఁడె! యాద
రించి జ్ఞానధనము లిడఁడె! యిచ్చి
పరమహర్షమునను వాలలాడింపఁడే!
దీనబంధుఁడగుచుఁ దేజరిల్లఁడె. ౪౬